జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 22 విశాఖపట్నం గురువారం 29 సెప్టెంబరు 2022 8 పేజీలు వెల : 5.00

### 27 మంది ఎమ్మెల్యేలపై...

**వారికి మళ్లీ సీట్లు ఇవ్వనన్న సీఎం**

# జగన్ సీరియస్..

**వని తీరు బాగోని నాయకులకు సీఎం జగన్ వార్నింగ్ ఇచ్చారు. ప్రజల్లో ఉండకపోతే టికెట్లు ఇవ్వనని స్పష్టం చేశారు. ఎన్నికలకు 6 నెలల ముందే టికెట్టు ఇవ్వనివారి పేర్లు ప్రకటిస్తానన్నారు.**



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, జిల్లా ఇన్‌ఛార్జిలతో ముగిసిన సీఎం జగన్ భేటీ ముగిసింది. నేతల పనితీరుపై ఐప్యాక్ టీమ్ నివేదికలను ఎమ్మెల్యే లకు వెల్లడించారు ముఖ్యమంత్రి. 27 మంది ఎమ్మెల్యేల పనితీరు బాగాలేదని సీఎం జగన్ స్పష్టం చేశారు. గడప గడపకు కార్యక్రమంలో కొందరు సరైన పనితీరు కనపరచలేదన్నారు. పనితీరు బాగాలేని ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే నష్టనివారణ చర్యలు చేపట్టాలని సదరు ఎమ్మెల్యేలకు సీఎం వార్నింగ్ ఇచ్చారు. పనితీరు మార్చుకోకుంటే సీటు ఇచ్చేది లేదని సీఎం జగన్ తేల్చి చెప్పారు. నవంబరులో మరోసారి ఎమ్మెల్యేల పనితీరు రివ్యూ చేస్తామన్నారు. ఎన్నికలకు 6 నెలల ముందే సీటు ఇవ్వనివారి పేర్లు ప్రకటిస్తానని సీఎం.. ఎమ్మెల్యేలతో చెప్పారు. వారంలో 4 రోజులు జనంలోనే ఉండాలని జగన్ ఎమ్మెల్యేలకు సూచించారు. కొంతమంది నాయకులు ప్రజల్లోకి వెళ్లకుండా.. కొడుకులు లేదా వారసులను పంపడం కరెక్ట్ కాదన్నారు సీఎం. ఇకపై అలా కుదరదని.. నేతలే స్వయంగా వెళ్లాలన్నారు. ఈసారి కుప్పంలోనూ గెలవాలని టార్గెట్‌గా పెట్టుకున్న సీఎం జగన్ అందుకోసం పక్కా ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. ప్రతి ఎమ్మెల్యే వారానికి నాలుగు రోజులు జనంలోనే ఉండాలని ఆదేశించారు. ఈ లక్ష్యాన్ని చేరుకోని వారికి గతంలోనే వార్నింగ్ ఇచ్చారు. ప్రతిపక్షం విమర్శలకు సమాధానం చెప్పని మంత్రులను కేబినెట్ భేటీలోనే హెచ్చరించారు. తీరు మారకపోతే మళ్లీ పునర్ వ్యవస్థీకరణ తప్పదని వార్నింగ్ ఇచ్చారు. గడప గడపకు సమీక్షలో 27 మందిపై ఫోకస్ పెట్టారు. ఈ 27 మందిలో మంత్రులు సైతం ఉన్నారు. తాను అనుకున్న 175 సీట్ల లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేసే ప్రసక్తే లేదనే ఇండికేషన్స్‌ను చాలా గట్టిగా ఇస్తున్నారు.

(మిగతా 2లో..)

# తిరుమలలో ముఖ్యమంత్రి జగన్

### టీటీడీ డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరణ

### నూతన పరకామణి భవనాన్ని ప్రారంభించిన సీఎం జగన్





తిరుమల: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ఏపీ సీఎం జగన్ దర్శించుకున్నారు. స్వామివారికి ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు సీఎం జగన్‌కు వేదాశీర్వచనం అందించారు. తర్వాత నూతనంగా నిర్మించిన పరకామణి భవనాన్ని, అతిథి గృహాన్ని ప్రారంభించారు. అంతకుముందు బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పెద్దశేషవాహన సేవలో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఎం జగన్ శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రతిఏటా నిర్వహించే శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. అందులో భాగంగా ధ్వజారోహణతో మంగళవారం ప్రారంభమైన బ్రహ్మోత్సవాల తొలి రోజున ఆయన శ్రీవారికి పట్టువస్త్రాలను తీసుకొచ్చారు.

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా తిరుమలకు వచ్చిన ఏపీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి టీటీడీ ముద్రించిన 2023వ సంవత్సరం డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. 12 పేజీల క్యాలెండర్లు 13 లక్షలు, 6 పేజీల క్యాలెండర్లు 50 వేలు, పెద్ద డైరీలు 8 లక్షలు, చిన్నడైరీలు 1.50 లక్షలు, టేబుల్ టాప్ క్యాలెండర్లు 2.50 లక్షలు ముద్రించినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. శ్రీవారి పెద్ద క్యాలెండర్లు 3.5 లక్షలు, శ్రీ పద్మావతి అమ్మవారి పెద్ద క్యాలెండర్లు 10 వేలు, శ్రీవారు, శ్రీపద్మావతి అమ్మవారి క్యాలెండర్లు 4 లక్షలు, తెలుగు పంచాంగం క్యాలెండర్లు 2.50 లక్షల కాపీలను టీటీడీ ముద్రించింది. క్యాలెండర్లు, డైరీలు తిరుమల, తిరుపతిలోని టీటీడీ పుస్తక విక్రయశాలల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇతర ప్రాంతాల్లోని టీటీడీ సమాచార కేంద్రాల్లో త్వరలో అందుబాటులో ఉంచుతామని ప్రకటించారు.



**ఉచిత రేషన్ మరో మూడు నెలలు పొడిగింపు**

న్యూఢిల్లీ : పండగ సీజన్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం బుధవారం ఉచిత రేషన్ పథకాన్ని మరో మూడు నెలలు పొడిగించింది. భారతీయ రైల్వేలను అప్‌గ్రేడ్ చేసేందుకు రూ 10,000 కోట్లు ప్రకటించింది. పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకాన్ని మరో మూడు నెలలు పొడిగించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించిందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏను కేంద్రం నాలుగు శాతం పెంచింది. ఏడో వేతన కమిషన్ సిఫార్సుల ఆధారంగా కేంద్రం డీఏ పెంపు చేపట్టింది. ఇక న్యూఢిల్లీ, అహ్మదాబాద్, ముంబై ప్రధాన రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం రూ 10,000 కోట్లు వెచ్చించే ప్రతిపాదనకు కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది.

# విశాఖ రైల్వే జోన్ రాకుంటే రాజీనామా..

### వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన ప్రకటన..



విశాఖప్రజాపాలన ప్రతినిధి: విశాఖ రైల్వే జోన్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి మండిపడ్డారు. ఏపీ పునర్విభజన చట్టంలో రైల్వే జోన్ గురించి స్పష్టంగా చెప్పారని అన్నారు. నిన్న కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో రైల్వే జోన్ అంశమే చర్చకు రాలేదని తెలిపారు. సీఎం జగన్ ప్రభుత్వంపై అక్కసుతోనే తప్పుడు రాతలు రాస్తున్నారని ఆరోపించారు. తప్పుడు రాతలపై రామోజీరావు, రాధాకృష్ణ సమాధానం చెప్తారా? అని ప్రశ్నించారు. రైల్వే జోన్‌పై అవాస్తవాలను ప్రచురించి వారి స్థాయిని దిగజార్చుకోవద్దని అన్నారు. విశాఖకు రైల్వే జోన్ వచ్చి తీరుతుందని విజయసాయిరెడ్డి అన్నారు. విశాఖకు రైల్వే జోన్ రాకుంటే రాజీనామా చేస్తానని తెలిపారు. ఇక, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014కి సంబంధించిన అపరిష్కృత సమస్యలపై చర్చించేందుకు కేంద్ర హోం శాఖ మంగళవారం (సెప్టెంబర్ 27) రోజు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన సీనియర్ అధికారులతో కీలక సమావేశం నిర్వహించింది. కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్ భల్లా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ అధికారులు, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మతో పాటు ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉభయ రాష్ట్రాల మధ్య వివాదాలపైనా ఈ సమావేశంలో చర్చ సాగింది. 14 అంశాలను ఈ సమావేశం ఎజెండాలో చేర్చారు. ఏడు అంశాలు రెండు రాష్ట్రాలకు చెందినవి. మరో ఏడు అంశాలు కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవి.

## విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటుకు కట్టుబడి ఉన్నాం : కేంద్ర రైల్వే మంత్రి



అమరావతి : ఏపీలో విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటుకు కట్టుబడి ఉన్నామని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా కేంద్రం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ఇదివరకే రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకుందని, రద్దు ఆలోచన లేదని , అసత్య ప్రచారాలను నమ్మవద్దని కోరారు. రైల్వే జోన్ ఏర్పాటుకు డీఆర్ఎం కార్యాలయం పక్కనే స్థలం ఎంపిక చేశారని, భూసేకరణ కూడా పూర్తయింద ని పేర్కొన్నారు. అయితే విశాఖ జోన్ ఏర్పాటులో పునరాలోచిస్తే ఆ విషయం చెబుతామని ప్రకటించారు. కాగా రైల్వే జోన్ రద్దయినట్లు వస్తున్న ప్రచారాలను వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ఖండించారు. కేంద్రం రద్దు నిర్ణయం తీసుకుంటే తాను రాజీనామా చేస్తానని ప్రకటించారు.

# రంజుగా కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక..!



ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక రంజుగా సాగుతోంది. ఎంపీ శశిథరూర్ ప్రత్యర్థి ఎవరన్న ఉత్కంఠ కూడా ఇంకా వీడలేదు. కాంగ్రెస్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ నాయకుడు దిగ్విజయ్ సింగ్ కూడా కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు సమాచారం. అదే రోజు, సీనియర్ నాయకుడు ఎంపీ శశి థరూర్ కూడా (సెప్టెంబర్ 30న) నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ప్రకటించారు. కాగా, బుధవారం రాత్రి (సెప్టెంబర్ 28) వరకు రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కూడా ఢిల్లీకి రానున్నారు. గాంధీ కుటుంబం నుంచి స్పష్టమైన మద్దతు ఉన్నప్పుడే గెహ్లాట్ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో నామినేషన్ వేస్తారు.

**పోటీలో దిగ్విజయ్ సింగ్..**

ప్రస్తుతం రాహుల్ గాంధీతో కలిసి భారత్ జోడో యాత్రలో పాల్గొంటున్న దిగ్విజయ్ సింగ్ గురువారం సాయంత్రంలోగా తిరిగి ఢిల్లీకి చేరుకుని శుక్రవారం నామినేషన్ దాఖలు చేస్తారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఇలాంటి పరిస్థితుల్లో దిగ్విజయ్ సింగ్‌కు గాంధీ కుటుంబం మద్దతు ఉందా అనే ప్రశ్న తలెత్తుతోంది. ప్రస్తుతం అశోక్ గెహ్లాట్ ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అనే విషయంపై స్పష్టత లేదు.

ఇదిలావుంటే.. దిగ్విజయ్ సింగ్ గత వారమే కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ చేయనున్నట్లుగా సూచన ప్రాయంగా తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రశ్నకు.. ఏం జరుగుతుందో చూద్దాం అని అన్నారు. "ఎన్నికల్లో పోటీ చేసే హక్కు అందరికీ ఉంది. సెప్టెంబర్ 30 నాటికి నేను పోటీ చేస్తానో లేదో మీకే తెలుస్తుంది. అదే సమయంలో, కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో ఎవరైనా పోటీ చేయవచ్చని చెప్పారు."

**నామినేషన్ ఫారాలను తీసుకుంది మాత్రం వీరే..**

కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యే సమయం గడుస్తోంది. ఇప్పటివరకు శశిథరూర్, పవన్ బన్సాల్ మాత్రమే నామినేషన్ ఫారాలను తీసుకున్నారు. రాజస్థాన్ రాజకీయ గందరగోళాన్ని దృష్టిలో ఉంచుకుని.. పార్టీకి సంక్షోభం పెరిగింది. సెప్టెంబర్ 30 నామినేషన్లకు చివరి రోజు. కాంగ్రెస్ కోశాధికారి పవన్ కుమార్ బన్సాల్ కేంద్ర ఎన్నికల అథారిటీ నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. అయితే ఆయన నామినేషన్ దాఖలు చేస్తారా లేదా అనేది స్పష్టంగా తెలియలేదు. బన్సాల్ మాత్రం తాను ప్రతిపాదకుడినని.. అభ్యర్థిని కాదని అన్నారు. ఇప్పటి వరకు శశి థరూర్, పవన్ బన్సాల్ సీఈఏ నుంచి నామినేషన్ ఫారాలు తీసుకున్నారని తెలిపారు సీఈఏ అధ్యక్షుడు మధుసూదన్ మిస్త్రీ.

(మిగతా 2లో..)



# ఆధునిక సాంకేతికతను అంది పుచ్చుకోవాలి



వర్చ్యారం, సెప్టెంబర్ 28, ప్రజాపాలన : అన్నదాతలు ఆధునిక సాంకేతిక పద్ధతులను అందిపుచ్చుకొని, అధిక దిగుబడులు సాధించాలని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. బుధవారం రేణంగివరంలో రవి హైబ్రిడ్ సీడ్స్ విత్తన పరిశోధన కేంద్రాన్ని,ఎమ్మెల్యే ఏలూరి సందర్శించారు. ఈ సందర్భంగా మిరప పంట కోసం, సిద్ధం చేసిన వ్యవసాయ భూమిని పరిశీలించారు. ఆధునిక పద్ధతుల్లో, అధిక దిగుబడులు సాధించేందుకు, మల్చింగ్ విధానం ద్వారా బెడ్స్, డ్రిప్ ఏర్పాటు చేసిన వ్యవసాయ క్షేత్రాన్ని కలియతిరిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, రైతుల శ్రేయస్సు కోసం, ఈ ప్రాంత అవసరాలకు, అనువైన, నాణ్యమైన, విత్తనాల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి, అన్ని రకాల మిరప నారును, ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. రైతులు కూడా స్వయంగా పరిశీలించి, తమకు కావలసిన రకాన్ని, ఎంపిక చేసుకొని తీసుకెళ్లే అవకాశం ఉందన్నారు. పెట్టుబడులు తగ్గించి, అధిక దిగుబడులు సాధించేలా, రైతులు నూతన పద్ధతులను అవలంబించాలన్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా, నేలలో భూసార పరీక్షలు నిర్వహించి, పంటలను ఎంపిక చేసుకోవాలన్నారు. మల్చింగ్, డ్రిప్ విధానం ద్వారా, నీటి ఆదాతో పాటు, కలుపు నివారణకు అనువుగా ఉంటుందన్నారు. దీంతో పెట్టుబడి వ్యయం తగ్గించవచ్చు అన్నారు. మేలు జాతి విత్తనాల ఎంపికతో, చీడపీడలను తట్టుకునే గుణం ఉంటుందన్నారు. ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం సైతం రైతాంగానికి అండగా నిలవాలన్నారు. రైతులకు అవసరాలకు అనుగుణంగా, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సబ్సిడీ ద్వారా అందిం చాలన్నారు. గత కొంతకాలంగా ప్రకృతి సహకరించక, రైతులకు పంట నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతకు, ప్రభుత్వాలు చేదోడు వాదోడుగా నిలవాలన్నారు. రైతులకు యాంత్రికరణ పరికరాలను, సబ్సిడీపై అందించాలని డిమాండ్ చేశారు. రైతుల అవసరాలు కనుగుణంగా సబ్సిడీ అందించి, వ్యవసాయాన్ని నిలపాలన్నారు. వ్యవసాయ రంగానికి తొలి ప్రాధాన్యత ఇచ్చి భరోసా కల్పించాలన్నారు.

-- ఎమ్మెల్యే ఏలూరి విస్తృత పర్యటన

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బుధవారం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఉదయం మార్టూరు క్యాంప్ కార్యాలయంలో పలు వురు నాయకులు ఎమ్మెల్యే ఏలూరిని కలిశారు. ఈ సందర్భంగా తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ విజయా నికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఒక్కరు శ్రమించాలన్నారు.

అనంతరం ఇంకొల్లులో సిరి టైల్స్ అండ్ మార్బుల్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంకొల్లు గొనసపూడి గ్రామాలలో పలువురిని పరామర్శించారు.

## తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా కృషి చేస్తాం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 28: గుడివాడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్యే గుడివాడ నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు నల్లగట్ల స్వామిదాసు అన్నారు.మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గుడివాడ టౌన్, నందివాడ ,గుడ్లవల్లేరు ,గుడివాడ రూరల్ మండలాల టిడిపి నాయకుల సమావేశాన్ని గుడివాడ టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు నలగట్ల స్వామి దాసు పాల్గొన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయిలో బలం పుంజుకునేలా, తన రాజకీయ అనుభవంతో పార్టీ నాయకత్వానికి సలహాలు సూచనలు ఇస్తానని, టిడిపి అధికారంలోకి రావడమే తమ అంతిమ లక్ష్యమని స్వామి దాసు అన్నారు. క్లస్టర్స్ ,యూనిట్ ల వారీగా క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం అయ్యేలా అనేక చర్యలు తీసుకుంటున్నట్లు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు సన్యాసిరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొడాలి రామరాజు, వాణిజ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్, బీసీ సెల్ నాయకులు దేవరపల్లి కోటి, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యం వెంకటసుబ్బారెడ్డిని టిడిపి రాష్ట్ర పదవి నుండి తొలగించడం అనైతికం...



జిల్లాలోని మైదుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రెడ్యం వెంకటసుబ్బారెడ్డిని పదవి నుండి తొలగించడం అనైతికమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు కార్యదర్శి రమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం బి .కోడూరు నందు మండల టిడిపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో జిల్లా లోని అన్ని నియోజకవర్గాల్లో మండలాల్లో గ్రామస్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో ఎల్లప్పుడూ వారి సమస్యల పట్ల చర్చించి వారి సమస్యల పరిష్కారం కోసం మండల నియోజకవర్గ జిల్లా స్థాయిలో ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఎప్పటికప్పుడు అధికార పార్టీ దౌర్జన్యాలను దోపిడీలను అడ్డుకుంటూ ప్రజాసేవే పరమావధిగా పార్టీ అధిష్టానానికి అనుగుణంగా మన టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న అధికారంలో లేకున్నా పార్టీ నాయకత్వం ఆదేశాలను అనుసరిస్తూ క్రమశిక్షణ గల నాయకుడిగా పనిచేస్తున్న రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పట్ల పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు పార్టీ పెద్దలు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పట్ల తీసుకున్న నిర్ణయం సరైంది కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికల్లోనూ మీడియా ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తూ నాయకులు కార్యకర్తలతో సంబంధాలు కలిగిన నాయకుడిగా పార్టీ గుర్తించాలని భవిష్యత్తులో శాసన సభ్యులుగా మైదుకూరు నియోజకవర్గంలో పుట్టా సుధాకర్ యాదవ్ నీ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలంటే రెడ్యం వెంకటసుబ్బారెడ్డి నీ యధావిధిగా పదవిలో నియమించాలని వారు అధిష్టానాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి గొడి.రమణారెడ్డి బి. కోడూరు మండల ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి,నాయకులు వేణుగోపాల్ రెడ్డి, బాల లింగారెడ్డి, నరసింహారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు..

## గుంటూరు లో మాన్య శ్రీ బి.పి మండల్ విగ్రహాన్ని ఏర్పాటు కు అనుమతి ఇవ్వండి.. బిసిఇఎఫ్ వినతి

గుంటూరు:ః గుంటూరు నగరం లోని గోరంట్ల సినీ స్క్వేర్ సెంటర్ వద్ద ఇటివల మాన్య శ్రీ బి.పి.మండల్ గారి విగ్రహ శంకుస్థాపన కార్యక్రమం శ్రీ యుత ఆలా వేంకటేశ్వర్లు గారి చేయూత తో మాన్యశ్రీ బి.పి మండల్ గారి మనుమడు శ్రీ సూరజ్ మండల్, శ్రీ సంధీప్ మండల్ మరియు మన బి.సి నాయకుల చేతుల మీదగా ఇటివల విగ్రహ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. బి.సి ల ఆరాధ్య దైవం అయిన మాన్య శ్రీ బి.పి మండల్ గారి విగ్రహానికి ఇంకా అనుమతులు రాలేదనే నెపంతో మున్సిపల్ శాఖాధికారులు పనులను అపమనుటం సరికాదని, గౌరవనీయులైన నగర కార్పొరేషన్ మేయర్ గారు,సంబదిత అదికారులు కలుగజేసుకొని ,పనులు కొనసాగించడానికి సహకరించాలనీ బి.సి ఎంప్లాయిస్ ఫెడరేషన్ గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేకల సుబ్బారావు, శివనాగేశ్వరావు ఒక ప్రకటనలో కోరారు.జనభా లో సగం మంది ఆరాధించే మాన్య శ్రీ బి.సి.మండల్ గారి విగ్రహం పనులను ఆపటం అంటే బి.సి ల మనోభావాలను దెబ్బతీయుడమే అనివారు అన్నారు.కావున ప్రభుత్వం వెంటనే కలుగుజేసుకొని విగ్రహ ఏర్పాటు కు అనుమతులు మంజూరు చేయాలనీ బి.సి.ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ గుంటుపల్లి శివపూర్ణయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ బట్టా భాస్కర్, కోశాధికారి కట్టెబోయిన నరసింహారావు గౌరవ అధ్యక్షుడు శ్రీ రమణయ్య గారు ,వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ యం.వి.ప్రసాద్, గౌరవ సలహా కమిటి చైర్మన్ శ్రీ సాదం సత్యనారాయణ నగర అధ్యక్షుడు శ్రీ వరికల్లు శ్రీనివాసరావు లు తెలిపారు.

# రంజుగా కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక..!

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీ ఎంపిక మాత్రం కేరళ నేతకే..

ప్రస్తుతం పార్టీ అధ్యక్ష పదవికి రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేను హైకమాండ్ మొదటి ఎంపికగా పరిగణించినప్పటికీ, ఆట ఇంకా కొనసాగుతోంది. గురువారమే నామినేషన్ వేసేందుకు నేతలను పిలిచినట్లు కాంగ్రెస్ వర్గాలు మంగళవారం తెలిపాయి. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఇంకా రేసు నుంచి బయటపడలేదు. కుమారి సెల్జా, మీరా కుమార్ పేర్లను కూడా పరిశీలిస్తున్నారు. కాగా రాహుల్ గాంధీ ఎంపిక కేసీ వేణుగోపాల్.

“ప్లాన్ బి”పై ఆలోచించాలని హైకమాండ్ ఒత్తిడి

కాంగ్రెస్ సీనియర్ నేత కమల్ నాథ్ సోమవారం కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీని కలిశారు. తనకు పార్టీ చీఫ్ అవ్వడం ఇష్టం లేదని తేల్చేశారు. మధ్యప్రదేశ్‌లో పార్టీ కోసం పనిచేయాలని ఉందన్నారు. రాజస్థాన్‌లో పెరుగుతున్న పొలిటికల్ డ్రామా మధ్య పార్టీ అత్యున్నత పదవికి ప్లాన్ బి గురించి ఆలోచించవలసిందిగా కాంగ్రెస్ హైకమాండ్. ముందుగా అధ్యక్ష పదవిలో గెహ్లాట్‌ను కూర్చొబెట్టాలని అనుకుంది. కానీ.. ఆయన విధేయ ఎమ్మెల్యేలు మాత్రం ఆ లెక్కను మార్చేశారు.

ఢిల్లీకి అశోక్ గెహ్లాట్..

మరోవైపు రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ ఆలిండియా కాంగ్రెస్ ప్రెసిడెంట్ బరిలో నిలవడంపై సస్పెన్స్ వీడింది. అధ్యక్షపీఠానికి జరిగే ఎన్నికల్లో బరిలోకి దిగేందుకు అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఢిల్లీకి రావాలని గెహ్లాట్‌కు సోనియా నుంచి పిలుపువచ్చింది. పార్టీ అధ్యక్షుడిగా నామినేషన్ దాఖలు చేయాలని సూచించింది సోనియా.

అయితే అశోక్ గెహ్లాట్ తీరుపై సచిన్ పైలట్ వర్గం ఎమ్మెల్యేలు మండిపడుతున్నారు. సీఎం పదవిపై హైకమాండ్ వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పార్టీ కోసం కష్టపడిన వాళ్లకు ఫలితం దక్కాలని , పైలట్‌కు ఇప్పటివరకు కూడా ఆ ఫలితం దక్కలేదని నిరాశను వ్యక్తం చేస్తున్నారు.అధ్యక్ష పదవితోపాటు రాజస్థాన్ సీఎంగా కొనసాగాలని.. లేకుంటే తనకు సన్నిహితంగా ఉండే వ్యక్తికి కుర్చీ ఇవ్వాలని కోరుతున్నారు. తన స్థానంలో సచిన్ పైలట్‌ను సీఎం చేయడం ఆయనకు ఇష్టం లేదనే ప్రతిపాధనను కాంగ్రెస్ అధిష్టానం ముందు ఉంచారు అశోక్ గెహ్లాట్.

గెహ్లాట్ కంటే ముందే ఢిల్లీకి సచిన్ పైలట్

అశోక్ గెహ్లాట్ ఢిల్లీకి చేరుకోక ముందే హస్తినకు సచిన్ పైలట్ చేరుకున్నారు. అశోక్ గెహ్లాట్‌పై గాంధీ కుటుంబం ఆగ్రహంగా ఉందని.. అయితే ఆయనకు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వకపోవచ్చని సచిన్ వర్గం అంటోంది. పార్టీ బాధ్యతలు అశోక్ గెహ్లాట్‌కు ఇచ్చినా సీఎం నిర్ణయాన్ని సోనియాగాంధీకి వదిలేయాలని పట్టుబడుతున్నారు.

# 27 మంది ఎమ్మెల్యేలపై...జగన్ సీరియస్..

(మొదటి పేజీ తరువాయి)

జగన్.175 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల గ్రాఫ్‌కి సంబంధించిన రిపోర్ట్‌ని పీకే టీమ్ తాజాగా ముఖ్యమంత్రి జగన్‌కు అందించింది. ఈ నివేదికపై మంత్రులు, ఎమ్మెల్యేలతో చర్చించారు సీఎం. టోటల్‌గా 175 సీట్లు గెలిచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేల పనితీరుపై గడప గడపకు వైసీపీ ప్రభుత్వంలో అందిన ఫీడ్‌బ్యాక్‌ను సీఎం కొలమానంగా తీసుకున్నారని తెలిసింది టాక్ వినిపిస్తోంది. భవిష్యత్‌లో వాటి ఆధారంగానే టికెట్లను కేటాయించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే అందుబాటులో ఉంటున్నారా? సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నారా? సంక్షేమ పథకాల అమలు.. ప్రభుత్వ ఉద్దేశం ఎంత మేర నెరవేరుతోందన్న అభిప్రాయాలను సీఎం తీసుకున్నట్లు సమాచారం. నెగెటివ్ ఫీడ్ బ్యాక్ అందిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలకు త్వరలో కొత్త బాధ్యతలను అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## డిజీపీ హాజరుకావాలి: హైకోర్టు ఆదేశం

అమరావతి: ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి హాజరుకావాలని హైకోర్టు ఆదేశించింది. రేషన్ బియ్యం పేరుతో రైస్ మిల్లర్లను, వాహనదారులను పోలీసులు వేధించడంపై కర్నూలు జిల్లా కల్లూరుకి చెందిన సౌదామిని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు జరిగాయి. నిబంధనలకు వ్యతిరేకంగా రైస్ మిల్లులోని 5 వాహనాలను సీజ్ చేశారని పిటిషనర్ పేర్కొన్నారు. పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని పిటిషనర్ ఆరోపించారు. అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్నారని ప్రభుత్వ లాయర్ వాదనలు వినిపించారు. అక్రమాలు జరిగితే చట్టం, నిబంధనల ప్రకారం నడుచుకోవాలని పిటిషనర్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. తగిన ఉత్తర్వులు జారీ చేయాలని గతంలో అనేకసార్లు డీజీపీకి హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పిటిషనర్ తరపు కోర్టు దృష్టికి తెచ్చారు.

## సరిలేరు నీకెవ్వరు..డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్



రాయచోటి,ప్రజాపాలన ప్రతినిధి: రక్త దానం ఒక పుణ్య కార్యం ఏ చేయాలన్న డబ్బు తో ముడి పడి ఉంది, ఒక రక్త దానం మాత్రం మంచి మనసుతో ముడి పడి ఉంది ఎంతో మంది కి రక్త దానం చేస్తూ చేయిస్తూ ఎందరో అభాగ్యులను ఆదుకుంటున్నాడు అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రాంతానికి చెందిన డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ పదవులతో పని లేకుండా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు యావత్ ప్రపంచం భయం గుప్పిట్లో కాలం వెల్లడిస్తున్న సమయం ఓ వైపు కారోనా వైరస్ భయం మరో వైపు లాక్డౌన్ తో జనాలు ఇళ్లలో నుండి రావటానికి భయపడుతున్న పరిస్థితి లో నేనున్నా అంటూ ముందుకు వచ్చి కొన్ని వేల మందికి రక్తం అందేలా చేసి ప్రాణాలు కాపాడాడు ఇతని వయస్సు 26 సంవత్సరాలు ఇతను తన సొంతం గా ఎవరి దగ్గర ఎం ఆశీచంచకుండ 24/7 ఏ సమయంలో నైనా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఏ ప్రాంతం నుండి అర్ధరాత్రి ఫోన్ కాల్ వచ్చిన వెంటనే స్పందించి 15 నిమిషాల లో హాస్పిటల్ లో పేసేంట్ కి రక్తాన్ని దానం చేసి ప్రాణాలు కపడుతున్నాడు. రక్త దానం చేయాలన్న రక్తం అవసరం ఉన్న పేద ప్రజలకు సహాయం, అన్న దానం చేయాలన్న 7386546541 ఈ నెంబర్ ను సంప్రదించగలరు.

## వికలాంగులు మరియు వృద్ధుల కోసం ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేసిన నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్.







విజయ వాడప్రజాపాలన ప్రతినిధి: నగరంలో జరుగుతున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా మహోత్సవాలలో మొదటి రోజు అమ్మవారి దర్శనం కోసం వచ్చిన వృద్ధు లు మరియు వికలాంగులు పడిన ఇబ్బందులను గమనిం చిన ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్. వారి కోసం వీల్ చైర్లను ఏర్పాటు చేయించడం జరిగింది.అంతే కాకుండా నగర పోలీస్ కమీషనర్ గారు దసరా మహోత్సవాలకు వచ్చిన వృద్ధులు మరియు వికలాంగులు ఎక్కడా ఇబ్బందులు పడకుండా ప్రశాంత వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకోవాలనే ఉద్దేశం తో ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. మరియు ఏర్పాటు చేయబడిన సిబ్బందితో నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ అమ్మవారి దర్శనం కోసం వచ్చిన వృద్ధులు మరియు వికలాంగులకు సేవ చేయడానికి ఏర్పాటు చేయడం జరిగిందని, వారికి అమ్మవారి దర్శనం అయ్యేవిధంగా వారికి సహకరించాలని, ప్రేమపూర్వకంగా నడుచుకోవాలని ప్రత్యేక సూచనలు ఇవ్వడం జరిగింది. నగర పోలీస్ కమీషనర్ ప్రత్యేకించి వృద్ధులు మరియు వికలాంగులు కోసం చేసిన ఏర్పాట్లపై దర్శనానికి వచ్చిన భక్తులు సంతోషం వ్యక్తం చేసినారు.

## ప్రసన్నకి మాజీమంత్రి అనే పదవి తెలుగుదేశం పెట్టిన భిక్ష



బుచ్చి టౌన్,ప్రజాపాలన ప్రతినిధి: బుచ్చిరెడ్డిపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కి పేరు మార్చడం తెలుగుజాతి మొత్తం అవమానానికి గురైనాము అనే బాధలో ఉన్నారని ఈ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత అహంకార పూరితమైన తుగ్లక్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పోకడలకు నిదర్శనం అని తెలిపారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతం తో సామాజిక న్యాయం కోసం ఆంధ్రుల ఆత్మ గౌరవం కోసం పోరాటం చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి చేసిన ఎన్టీఆర్ పేరు యూనివర్సిటీ కి తొలిగించడం అత్యంత హేయమైన చర్య అని తెలిపారు.హెల్త్ యూనివర్సిటీ పేరు తిరిగి కొనసాగించాలని కోవూరు నియోజకవర్గ పరిధిలో రిలే నిరాహారదీక్ష చేపడుతున్నామని తెలిపారు.ప్రసన్నకుమార్ రెడ్డి బాలకృష్ణ గురుంచి చంద్రబాబు నాయుడు గురుంచి అవాకులు చవాకులు పేలుతున్నారని సరైన సమాధానం చెప్పి తీరుతామని తెలిపారు.లక్ష్మీ పార్వతికి వజ్రాల వడ్డాణం చేపించి మంత్రి పదవి కోసం కాకా పట్టింది నివ్వు కాదా ప్రసన్న అని అన్నారు.ఎన్టీఆర్ , చంద్రబాబు నాయుడి బిక్షతో మంత్రి పదవి అనుభవించి ఈ రోజు మాజీ మంత్రి అని పిలుపించుకుంటున్న నీకు ఆ భిక్ష పెట్టిన ఎన్టీఆర్ కి అవమానం జరిగితే బాధ పడాలసింది పోయి నోటికొచ్చినట్లుగా మాట్లాడటం అసహ్యంగా ఉంది అని తెలిపారులిఎన్టీర్ కి జరిగిన అవమానంకి ప్రతీకారం తీసుకుంటామని తెలిపారు.ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ సత్తార్ ఇబ్రహీంకు 5000 రూపాయలు ఆర్ధిక సహాయం



జగ్గయ్యపేట సెప్టెంబర్ 28ప్రజాపాలన ప్రతినిధి: మం డలపరిధిలో చిల్లకల్లు గ్రామానికి చెందిన షేక్ ఇబ్రహీం కు ఆపరేషన్ నిమిత్తం నియోజకవర్గముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ సత్తార్ 5000 రూపాయలను టిడిపి జాతీయ కోశాధికారి %ఒ% మాజీ ఎమ్మెల్యే శ్రీ శ్రీరామ్ రా జగోపాల్ తాతయ్య చేతుల మీదుగా వారికి అందజే శారుఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, జాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## 65వరోజు గాంధీ సెంటర్ నందు కొనసాగుతున్న ఎన్టీఆర్ అన్న క్యాంటీన్



నందిగామ సెప్టెంబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణంలో గత 65 రోజులుగా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ కొనసా గుతు న్నది ఇదే క్రమంలో 65వ రోజుబుధవారంరోజు అన్నా క్యాంటీన్ ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, ఆసుపత్రి, బ్యాం కులకు విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలి గొన్న వారికి అన్నం పెట్టడం అదృష్టంగా భావి స్తున్నామన్నారు అందుకే నేడు పట్టణంలోని గాంధీ సెంటర్ వద్ద ఎన్ని ఆటంకాలు అరాచకాలు అడ్డంకు లు పెట్టిన సరే ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ద్వారా అన్న దానం చేస్తున్నామన్నారుఅన్నా క్యాంటీన్ కి సహ కరి స్తున్న దాతలకు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపా రు

## వివాహ వేడుకలో ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు



విజయవాడ సెప్టెంబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి:నగ రంలో లోని జ్యోతి కన్వెన్షన్ హాల్ లో నందిగామ పట్ట ణానికి చెందిన పరిమి సుధాకర్ రావు కుమార్తె వి వాహ వేడుకలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు పాల్గొన్నారు .

## ఘనంగా గుర్రం జాషువా 127వ జయంతి



నందిగామ సెప్టెంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి మ హాకవి గుర్రం జాషువా 127వ జయంతి ఉత్సవాలు స్థానిక గాంధీ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మండితో ఒక జగన్మోహన్రావు పాల్గొని జాషువా విగ్ర హానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వ ర్గాల అభ్యున్నతే లక్ష్యంగా గుర్రం జాషువా రచనలు చేశారని భారతదేశ కవిత్వానికి ఒక సాధికారిక స్వ ప్నం కలుగజేసిన మహా వ్యక్తి గుర్రం జాషువా అని తె లిపారు సామాజిక చైతన్యమే ఇతివృత్తంగా తన రచ నలను కొనసాగించారని , సమకాలిన కవిత్వ ఒరవ డియైన భావ కవిత్వా రీతి నుండి పక్కకు జరిగి , కవి త్వాన్ని ఆయుధంగా చేసుకుని మూఢాచారాలపై తి రగబడి , చీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందిన గొప్ప వ్యక్తి గుర్రం జాషువా అన్నారు, కళా ప్రపూర్ణ ,కవి కోకిల ,కవిత విశారద ,నవయుగ చక్రవర్తి వంటి బిరుదులు ఆయన గొప్పతనానికి తాత్కారణ మన్నారు , అనంతరం జాషువా జయంతి సందర్భం గా పలువురు కవులను ,కళాకారులను ఆయన ఘ నంగా సత్కరించారు ,ఈ కార్యక్రమంలో నగర పంచా యతీ వైస్ చైర్మన్ ,కమిషనర్ ,కౌన్సిల్ సభ్యులు , దళి త చైతన్య వేదిక సభ్యులు , పలువురు కవులు ,వైఎ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ ,హిందీ తరగతులు ప్రారంభం



అమలాపురం( ప్రజపాలన):ఆంధ్రప్రదేశ్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అమలాపురం డివిజన్ మరియు అంబేద్కర్ యువజన సంఘం తాడికోన వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన తాడికోన పెదపేట అంబేడ్కర్ కమ్యూనిటీ హాలు నందు ఉ చిత స్పోకెన్ ఇంగ్లీష్ మరియు హిందీ తరగతులను స్థానిక సర్పంచ్ సాధనాల గౌరీ వెంకట నాగమణి ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ మరియు పివి రావు విగ్రహాలకు పూలమాలంకరణ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ఇటువంటి శిక్షణ తరగతులు ఎంతో అవసరమని గ్రామంలోని విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అమలాపురం డివిజన్ శాఖ ఆర్గనైజింగ్ సెక్రటరీ గెడ్డం ప్రదీప్ మాట్లాడుతూ గతంలో ఈ శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి ఉన్నామని, ఇప్పుడు మళ్ళీ పున: ప్రారంభిస్తున్నామని ఎస్సీ వెల్ఫేర్ వారి ఆధ్వర్యంలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ గుమ్మళ్ల కరుణాజీ తయారుచేసిన మెటీరియల్ ను సచివాలయం ఉద్యోగులు గెడ్డం సత్యవర ప్రసాద్, ఆదిలక్ష్మి దంపతులు ఆర్థిక సహాయంతో విద్యార్థిని విద్యార్థులకు అందించామని తెలియజేశారు. గ్రామ ఉప సర్పంచ్ నందిక శ్రీధర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్క విద్యార్థి ఈ శిక్షణ తరగతులు ద్వారా జ్ఞానాన్ని సంపాదించాలని, ఇటువంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గుమ్మళ్ళ చరణ్ రాజ్ ,దాసరి శ్రీ రామకృష్ణ, దాసరి వెర్రబ్బాయి, నందిక రవి, ఉంద్రు సత్యనారాయణ, దాసరి సత్తిబాబు, గెడ్డం ఏసురాజు, వైకాపా నాయకులు దాసరి బాలస్వామి, బడుగు నాగార్జున, దాసరి ప్రవీణ్, టీచర్ ఉంద్రు సత్య, ఫీల్డ్ అసిస్టెంట్ గుమ్మళ్ళ సత్యనారాయణ, దాసరి సూరిబాబు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



కంచికచర్ల సెప్టెంబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి:రైతు బాంధవుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డ ని శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పేర్కొన్నారు స్థానిక మండల పరిషత్ కార్యాల య ఆవరణలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని అయన బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమం త్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పా టు చేసిన రైతు భరోసా కేంద్రాలు రైతులకు వరమని , రైతులకు సాగు మెలకువలతో పాటు సలహాలు -సూ చనలు అందించి నష్టాల ఊబిలో కొట్టుమిట్టా డుతు న్న వ్యవసాయ రంగాన్ని లాభాల బాట పట్టించేందు కు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరి గిందన్నారు నకిలీల బెడద లేకుండా ఈ కేంద్రాల ద్వా రా రైతులకు నాణ్యమైన విత్తనాలు పురుగుమందు లు ఎరువులు కూడా అందిస్తున్నట్లు తెలిపారు మదే శానికి పట్టేడన్నం పెట్టే ప్రతి రైతు కుటుంబానికి ప్రభు త్వం అండగా ఉంటుందన్నారు అలాగే ముఖ్యంగా సాగు ఖర్చులకు చేతిలో చిల్లిగవ్వలేక ఇబ్బందులు పడుతున్న అన్నదాతలకు వైఎస్ఆర్ రైతు భరోసా పథకం ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతీ యేటా వ్యవసాయ సీజన్ కు ముందే రైతులకు పెట్టు బడి సహాయం అందిస్తున్నారని గుర్తు చేశారుఈ కా ర్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల. సునీత, ఉప స ర్పంచ్ వేమా. సురేష్ బాబు, ఎంపీపీ మాలిక్ బషీర్, జడ్పిటీసీ సభ్యురాలు వేల్పుల. ప్రశాంతి, పరిటాల స ర్పంచ్ యద్దనపూడి. జోత్స్న, మండల అభివృద్ధి అ ధికారి కె.శిల్ప, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## మూడేళ్లలోనే పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీది: ఎమ్మె ల్యే మొండితోక జగన్మోహన్రావు



నందిగామ సెప్టెంబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఎమ్మె ల్యే జగన్మోహన్రావు ఐదో వార్డులో ప ర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సం క్షేమ పథకాల ను అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే చెల్లిందన్నారు ,కులం-మతం- పార్టీ లు చూడకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి పేద కు టుంబానికి లబ్ధి చేకూరే విధంగా ప్రభు త్వం పనిచే స్తుందని తెలిపారు ,రాజకీయాల్లో జగన్ మోహన్ రెడ్డి వంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని - ప్రభుత్వ ప రి పాలన విధానాల్లో సమూల మార్పులు తెచ్చి - పేదల ఇళ్ల ముంగిటకే పాలన చేరువయ్యేలా చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన మూడేళ్లలోనే పట్ట ణంలో పలు అభివృద్ధి పనులు చేసి చూపించామని ,పట్టణ పరిధి లో రెండు అర్బన్ హెల్త్ క్లినిక్ ల నిర్మా ణం ,ఓపెన్ జి మ్ ,కేంద్రీయ విద్యాలయం , సీఎం రో డ్డు విస్తరణరూ .15 కోట్లతో డ్రైనేజీల నిర్మాణం ,సిసి రోడ్ల నిర్మాణం ఇంటింటికి తాగునీటి కుళాయిలు 2 వే ల మందికి ఉ చితంగా ఇళ్ల స్థలాలు ,నాడు- నేడు కా ర్యక్రమంలో భా గంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి లాంటి ఎన్నో ప నులను కేవలం మూడేళ్లలోనే సాధిం చామని ఎమ్మె ల్యే తెలిపారు , రానున్న రోజుల్లో మ రింత అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించి -ముందుకు వెళ్తు న్నామన్నారు ఈ కార్యక్రమంలో న గర పంచాయతీ వైస్ చైర్మన్, కమిషనర్ ,ఏఈ , కౌన్సి ల్ మరియు కో ఆప్షన్ సభ్యులు , సచివాలయ సిబ్బం ది -వాలంటీర్లు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుర్రం జాషువా కి నివాళులర్పించిన బొల్లా గిరిబాబు



వినుకొండ సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి):నేడు కవి కోకిల, నవయుగ కవి చక్రవర్తి, పద్మవిభూషణ్, కవి దిగ్గజం గుర్రం జాషువా 127వ జయంతి సందర్భంగా వినుకొండ పట్టణంలోని జాషువా కళాప్రాంగణం నందు గల వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన లివినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తనయుడు బొల్లా గిరిబాబు, నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## చిన్నారులకు చేయూత..



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: కొండమోడు గ్రామ పరిధిలోని వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమానికి ప్రతినెల గుంటూరుకు చెందిన ప్రముఖ హోమియో వైద్యుడు రాఘవరావు గారు ప్రతి నెల తప్పకుండా జిల్లాలో ఉన్న అనాధాశ్రమాలను సందర్శించి వైద్య పరంగా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడంతో పాటు వారికి అవసరమైన అవసరాలను గుర్తించి వారికి సహాయం చేయటం ఆయన దినచర్య దీనిలో భాగంగానే దీనమ్మ ఆశ్రమంలో కూడా చిన్నారులకు వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం చిన్నారులకు పెన్నులు పెన్సిల్ స్కేల్స్ అందజేయటం జరిగింది ఆశ్రమానికి ప్రతినెల విచ్చేసి వైద్య పరీక్షలు నిర్వహించిఆశ్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న డాక్టర్ రాఘవరావు గారికి ఆశ్రమం చైర్మన్ ఫౌండర్ గరికపాటి శంకర్రావు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేదలు ఎక్కడ ఉంటే మొబైల్ అన్న క్యాంటీన్ అక్కడ వుంటుంది




సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్టు మరియు ఇస్కాన్ ఫౌండేషన్ అధ్వర్యంలో కోడెల శివరామ్ గారు నిర్వహిస్తున్న మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా సత్తెనపల్లి రూలర్ మండలం భీమవరం గ్రామం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్న యన్.టి.ఆర్ ఆశయసాధన కోసం, నారా చంద్రబాబు నాయుడు గారి సంకల్పం కోసం నిరుపేదలు నివసిస్తున్న చోట వారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచన తో ఈ రోజు సత్తెనపల్లి రూలర్ మండలం భీమవరం ఎస్సీ కాలనీ వద్ద డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ మరియు ఇస్కాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా కోడెల శివరామ్ ఉచిత భోజనాలు వేర్పాటు చేశారు. నిరుపేదలు నివసిస్తున్న ప్రాంతంలో వారి దగ్గరకే వచ్చి ఉచిత భోజనాలు ఏర్పాటు చేసిన డాక్టర్ కోడెల శివరామ్ సేవలు అద్భుతం అని డాక్టర్ కోడెల శివప్రసాదరావు గారు అభివృద్ధి చేస్తే, కోడెల శివరామ్ అన్న యన్టీఆర్ పేరుతో పేదలకు అన్నదానం చేస్తున్నారని భోజనాలు చేసిన ప్రజలు కోడెల శివరామ్ చల్లగా వుండాలని ఆశీర్వదిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 29, సెప్టెంబరు 2022


## ‘భావోద్వేగాల’ పాచికతో ఉత్తరాంధ్రకూ ఎసరు

చరిత్ర పునరావృతమవుతోంది. రాయలసీమలో గత మూడేళ్లుగా జరిగిందే ఇప్పుడు ఉత్తరాంధ్రలోనూ మొదలైంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాజకీయ జన్మ ఇచ్చిన రాయలసీమలో గత మూడేళ్లుగా న్యాయ రాజధాని పేర భావోద్వేగాలను రగిల్చారు. సీమ వాసులు ‘కామోసు’ అని సంబరపడ్డారు. తుదకు రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో ఉండిన కృష్ణ యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూలులో నెలకొల్పాలని చేసిన డిమాండుకే గతిలేని పరిస్థితి దాపురించిన తర్వాతగాని సీమ వాసులకు అసలు విషయం బోధపడలేదు. గత ప్రభుత్వాలు మొదలుపెట్టిన సాగునీటి పథకాలు అటుంచితే, జగన్ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత 2019లో పునాదిరాళ్లు వేసిన ప్రాజెక్టులకు కూడా నిధులు లేవు. కొన్ని అంతర్ రాష్ట్ర జల వివాదం పేర కొండెక్కించారు. తిరిగి మూడు రాజధానుల అంశం తెరపైకి వచ్చిన తర్వాత సీమలో హైకోర్టు డిమాండు పుంజుకుంటున్నా ఎక్కువమంది అమరావతిలోనే పరిపాలన రాజధాని ఉండాలని కోరుకోవడం సరికొత్త పరిణామం. రాయలసీమకు 800కి.మీ. దూరంలో ఉండే విశాఖపై సానుకూలత వ్యక్తం కావడం లేదు. ఇది జగన్మోహన్ రెడ్డికి పెద్ద మైనస్. ఇప్పుడు ఉత్తరాంధ్ర వంతు వచ్చింది. ఇంకెవరైనా మాట్లాడితే వేరు గాని సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శాసనసభలోనే ఉత్తరాంధ్ర వాసులకు భావోద్వేగాలు ఉండవా? అని ప్రశ్నించారు. పక్కనే ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ‘అలాయ్ బలాయ్’ ఆడుతున్నారు కాబట్టి ఆయన్నుంచి జగన్మోహన్ రెడ్డి ఆ మాత్రం భావోద్వేగాల సిద్ధాంతాన్ని వంటబట్టించుకోవడంలో ఆశ్చర్యం లేదు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనను వికేంద్రీకరణ చేస్తారో లేక అభివృద్ధిని వికేంద్రీకరణ చేయదలచారో అన్నది పక్కనపెడితే, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి విశాఖను పరిపాలన రాజధాని చేస్తే సరిపోతుందని వైకాపా మంత్రులు నేతలతో పాటు ముఖ్యమంత్రి పదేపదే చెబితే నమ్మేందుకు ఉత్తరాంధ్ర వాసులు చెవిలో పూలు పెట్టుకొని లేరు. రాయలసీమవాసుల కన్నా ఉత్తరాంధ్ర వాసులు పాలకులను నిలదీసే రోజు ముందుగానే వస్తుందేమో! ఇప్పటికే పలువురు మేధావులు గోదావరికి వచ్చే తమ ప్రాంతంలో పడే వర్షపు వరద నీరు తమకు దక్కడం లేదని ఆందోళన వెలిబుచ్చారు. ఉత్తరాంధ్రలో పరిపాలన రాజధాని పెట్టి దాన్ని బంగారుసీమ చేస్తామని చెబుతున్న మంత్రులు గుడివాడ అమరనాథ్ గాని, ధర్మాన ప్రసాదరావు గాని, సీదిరి అప్పలరాజు గాని ఉత్తరాంధ్రలోని పాత మూడు జిల్లాల్లో 8 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు అందించే ‘ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం’ గురించి ఎందుకు మాట్లాడటం లేదు? అంతేకాదు, కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా కొండెక్కిస్తుంటే ఎందుకు పట్టించుకోవడం లేదు? ఈ మూడేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకంపై పైసా ఖర్చు పెట్టలేదు. ఉత్తరాంధ్ర పాత మూడు జిల్లాల ప్రజల ఆర్థిక సామాజిక జీవితాలను పూర్తిగా మార్చే శక్తి ఉన్న ఈ పథకం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న నిష్క్రియపరత్వాన్ని ప్రజలు కేవలం ‘పరిపాలన రాజధాని’ పేరిట భావోద్వేగాలకు ఎర వేసినంత మాత్రాన మర్చిపోతారా? శ్రీకాకుళం జిల్లావాసుల చిరకాల వాంఛయైన వంశధార–నాగావళి నదుల అనుసంధానంతో పాటు, నేరెడి బ్యారేజీ నిర్మాణం గురించి పట్టించుకోకుండా, కేవలం విశాఖలో రాజధాని పెట్టి శ్రీకాకుళం జిల్లా రైతులను సంతృప్తిపర్చగలమని మంత్రి అప్పలరాజు భావిస్తున్నారా? తనకు 25 మంది పార్లమెంటు సభ్యులను గెలిపించి ఇస్తే ప్రత్యేక హోదా తీసుకువస్తానని చెప్పి అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి తుదకు చట్టబద్ధత గల పోలవరం ప్రాజెక్టు రెండవ డిపిఆర్ ఆమోదం ఇంత వరకు పొందలేకున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల కేంద్ర జలశక్తి శాఖ నుంచి రాష్ట్రానికి వచ్చిన లేఖ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి శాశ్వతంగా ముగింపు పలికే విధంగా ఉంది. పోలవరం ప్రాజెక్టు తొలిదశ 41.15 మీటర్ల వరకు నీళ్లు నిల్వచేసేందుకు ఎంత వ్యయం అవుతుందో తెలియజేయమని, అందులో నుంచి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకాన్ని మినహాయించి ప్రతిపాదనలు పంపమని ఈ లేఖలో కోరారు. కేంద్ర ప్రభుత్వం రెండవ డిపిఆర్ ఆమోదించకుండా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 41.15 మీటర్లకే పరిమితం చేసేందుకు సిద్ధమౌతుంటే ఉత్తరాంధ్ర అభివృద్ధి గురించి వీర తాళ్లు వేసుకుంటున్న మంత్రులు నోరు ఎందుకు విప్పడం లేదు? కేవలం ముఖ్యమంత్రి చెబుతున్నట్లు భావోద్వేగాలతోనే ఉత్తరాంధ్ర జిల్లాల రైతుల కడుపు నింపగలరా?

పోలవరం ఎడమ కాలువ సిల్ లెవల్ 40.54మీటర్ల మాత్రమే. అంటే పోలవరం ప్రాజెక్టు ప్రస్తుత నిర్మాణం 41.15మీటర్లకు పరిమితం చేస్తే ఎడమ కాలువకు గ్రావెటీతో నీళ్లు తరలించగలరా? ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి కేటాయించిన 63.2టియంసిలు గాని తుదకు విశాఖ తాగునీటికి కేటాయించిన 23.99 టియంసిల నీరు పోలవరం నుండి దక్కే అవకాశాలు పూర్తిగా మూసుకుపోతాయి కదా? ఇంత జరుగుతున్నా ఉత్తరాంధ్ర మంత్రులు క్షేత్రస్థాయి రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పు తెచ్చే సాగునీటి ప్రాజెక్టుల గురించి ఎందుకు మాట్లాడటం లేదు? ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం అమలు జరగాలంటే పురుషోత్తమపట్నం వద్ద తొలి ఎత్తిపోతల నిర్మాణం జరగాలి. తిరిగి పాపయ్యపాలెం వద్ద రెండవ ఎత్తిపోతలు మూడవ దశలో 19.70 టియంసిలు నీటి నిల్వ సామర్థ్యంతో నాలుగు రిజర్వాయర్ల నిర్మాణం జరగాలి. ఇవి ఇప్పటి వరకు ఇంచి కదలలేదు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం అమలు జరిగితే విశాఖ జిల్లాలో 3.21 లక్షల ఎకరాలకు, విజయనగరం జిల్లాలో 3.94 లక్షల ఎకరాలకు, శ్రీకాకుళం జిల్లాలో 0.85 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. 30 లక్షల మందికి తాగునీరు సరఫరా జరుగుతుంది. 2009లో ఈ పథకం నిర్మాణ వ్యయం రూ. 7,214.10 కోట్లు కాగా ప్రస్తుతం దీని వ్యయం దాదాపు రూ. 17వేల కోట్లకు చేరింది. మొన్న శాసనసభలో లక్షా అరవై ఐదు వేల కోట్ల రూపాయల బటన్ నొక్కి లబ్ధిదారులకు చేర్చానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కనీసం పదివేల కోట్ల రూపాయల ఈ పథకంపై వ్యయం చేసేందుకు ఎందుకు మనసు రాలేదు? ఈ ప్రశ్న ఉత్తరాంధ్ర జిల్లాల రైతులు వేసే రోజు రాకపోదు? తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం అమ్మ ఒడి, రైతు భరోసా లాంటి పథకాలు ఉత్తరాంధ్రలో అవసరమైన ఓటు బ్యాంకును తెచ్చిపెట్టలేవని భావించ బట్టే నేడు ముఖ్యమంత్రి భావోద్వేగాల అస్త్రాన్ని ఆశ్రయించవలసి వచ్చిందేమో. ఇక శ్రీకాకుళం జిల్లా వాసుల కన్నీటికి విలువ కట్టే షరాబు లేడు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడితే శ్రీకాకుళం జిల్లా వాసుల గుండెల్లో రైళ్లు పరుగెడతాయి. నీళ్లు నీళ్లు అని నిద్రలో కూడా కలవరించే రాయలసీమలో సగటు వర్షపాతం 500 మిల్లీమీటర్లయితే శ్రీకాకుళం జిల్లా సగటు వర్షపాతం 1400 మిల్లీమీటర్లు. దురదృష్టమేమంటే పడిన వర్షం నీరు అంతా సముద్రం పాలౌతోంది. తిరిగి ప్రజలు నిత్య దరిద్రంతో వలసలు వెళ్లవలసి ఉంటోంది. అరేబియా సముద్రంలో చేపల వేట సందర్భంగా ప్రమాదానికి లోనైనావారు శ్రీకాకుళం వాసులుగా వుంటారు. వంశధార–నాగావళి నదులు అనుసంధాన పథకంతో పాటు అంతర్ రాష్ట్ర వివాదమున్న నేరెడి బ్యారేజీ నిర్మాణం జరిగితే ఈ జిల్లా ప్రజల ఆర్థిక సామాజిక వ్యవస్థ ఎంతో కొంత మార్పు చెందుతుంది. అంతేకాని, విశాఖలో రాజధాని పెడితే కాదు.

### తన కలంతో గరగరల్ సవరించ బూనిన..

# మహాకవి గు ర్రం జాషువా



సమాజంలోని సామాజిక అసమానతలపై, పేదరికం, అంటరానితనాలపై, మతమౌఢ్యం, చాందసవాదం, సాంస్కృతిక పునరుజ్జీవనం, దేశభక్తి, కవులు, కళలు పై ఇలా 200 పైగా అనేక సామాజిక అంశాలపై, నవ సమాజంలోని అసమతౌల్యతలను తన ధిక్కార స్వరంతో, తన కలంతో గరగరల్ సవరించ బూనిన మహాకవి గు ర్రం జాషువా. కవి దిగ్గజ, నవయుగానికే కవి చక్రవర్తి గాను, కవితా విశారద, కవి కోకిల, మధుర శ్రీనాథ, విశ్వ కవి సామ్రాట్, కళా ప్రపూర్ణ, పద్మభూషణ్ వంటి బిరుదాలను అందుకోవడమే కాకుండా తిరుపతి వేంకట కవులంతటి వారి చేత తన పాదమునకు గండి య పెండేరాన్ని ధరింప చేసుకున్న కవిదిగ్గజం గుర్రం జాషువా.

“ ఏనాడు మా కావ్య సృష్టికర్తల జిహ్వ
విశ్వ సత్యము నాలపింపగలదో”

అంటూ.. కవి అన్నవాడు విశ్వ సత్యాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమన్యాయం వంటి అంశాలను ఆలపించాలని కోరుకుంటాడు.

“కర్మ సిద్ధాంతమున నోరు కట్టివేసి
స్వార్థలోలురు నా భుక్తిననుభవింత్రు
కర్మ మన నేమో దానికీ కక్షయేమో
ఈశ్వరునిచేత రుజువు చేయించవమ్మా”

అంటూ గబ్బిలంలో కర్మ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన హైందవ మతాన్ని దునుమాడుతాడు.

“సగరమాంధాత్రాది షట్ చక్రవర్తుల
యంకసీమల నిల్పినట్టి సాధ్వి
కమల నాభుని వేణుగాన సుధాంబుధి
మునిగితేలిన పరిపూత దేహ”

అంటూ ఒక వందేమాతరం, జనగణమన వాటికి సరితూగే అంతటి ప్రాచుర్యం పొందిన భరతమాత అనే దేశభక్తి ఖండకావ్యం లో చెప్పిన జాషువా,

“నేను చిందులాడి నేను డప్పులు కొట్టి
అలసి సొలసి సత్తి కొలుపు కొలువ
ఫలితమెల్ల నొరులు భాగించుకొని పోవు
నీచమైన భూమి చూచినావే”

అంటూ పుణ్యం సమాన పంపిణీ గావించబడలేదని తన మాతృ భూమిపై జరిగే అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ఆక్రోశిస్తాడు. ఇంతకంటే సామ్యవాద భావన ఏమున్నది?

“ప్రతిమల పెండ్లి సేయుటకు
వందలు వేలు వేయించుగానిదుః
ఖిత మతులైన పేదల వకీరుల
శూన్యములైన పాత్రలన్
మెతుకు విదల్ప దీ భరతమేదిని
ముప్పది మూడు కోట్ల దేవత
లెగవడ్డ దేశమున భాగ్యవిహీనుల
క్షుత్తులారునే”

హైందవ సంస్కృతిలోని చాందస భావాలను మూస భావనలను. తొలగింప ప్రయత్నం చేస్తాడు.

గబ్బిలంలో పక్షికి వివరించే సందర్భంలో

“ధర్మమునకు పిరికితన మెన్నడును లేదు
సత్య వాక్యమునకు జావు లేదు”

అంటాడు. సత్యాన్ని చెప్పవలసినచోట తన ధిక్కార స్వరంతో అద్భుతంగా ఆవిష్కరిస్తాడు.

తమ జీవితకాలమంతయు అనేక ఈతి బాధలను అనుభవించిన జాషువా తనకు ఇద్దరే ఇద్దరు మిత్రులని ఒకటి పేదరికం రెండు అంటరానితనం అని చెప్పుకుంటాడు. అందుకే అంటరానితనంలో ఎంతోమంది గొప్ప వ్యక్తులు అణిచివేయబడ్డారని ఎన్నో నైపుణ్యాలు అణిచివేయబడ్డాయని ఆక్రోసిస్తాడు.

“ఎంత కోయిల పాట వృధయయ్యెనో కదా
చిక్కు చీకటి వన సీమలందు
ఎన్ని వెన్నెల వాగు లింకి పోయెనొ కదా
కటిక కొండల మీద మిటకరించి
ఎన్ని కస్తురి జింక లీడేరెనో కదా
మురికి తిన్నెల మీద పరిమళించి
ఎన్ని ముత్యపురాలు భిన్నమయ్యెనొ కదా
పండిన వెదురు జంపముల లోన
ఎంత గంధ వహన మెంత తంగెడి జున్ను
ఎంత రత్న కాంతి ఎంత శాంతి
ప్రకృతి గర్భమున భగ్నమైపోయెనో
పుట్టరానిచోట పుట్టుకతన”

అని చెప్పుకుంటాడు జాషువా.

అంటరానితనం ఎంతటి నీచమైనదో తన రచనలన్నిటిలోనూ దానిని కడిగిపారేయాలని తలుస్తాడు.

“వాని తల మీద బులిమిన పంకిలము
కడిగి కరుణింప లేదయ్యో గగనగంగ
వాడు చేసుకున్న పాప కారణమేమో
ఇంతవరకు వానికెరుకలేదు”

అని రోధిస్తాడు జాషువా.

నిమ్న జాతుల కన్నీటి నీరదములు పిడుగులై దేశమును కాల్చివేస్తాయి అంటాడు. వారు కన్నీరు పెడితే ఈ దేశానికి అరిష్టమని తలుస్తాడు.

ఈ దేశానికి ఇప్పుడున్న విద్య ఎలాంటిది కావాలో ఊహిస్తాడు. అంధ విశ్వాసాలను, మూఢత్వాలను, సనాతన దురాచారాలను పరిత్యజించి ప్రశ్నించే విద్యావ్యవస్థ, హేతుకీకరణ చూపు విద్య ఈ సమాజానికి అవసరమని భావిస్తాడు.

“ఏనాడు మావిద్య లినుపసంఘమునందు
చిలుము పట్టక ప్రకాశింపగలదో
ఏనాడు మా జాతి దృష్టి మాంద్యము వాసి
చుట్టుపక్కల దేరి చూడగలదో “

అంటూ...

“ జనులన్ బీలిచి పిప్పి జేసెడు
దురాచారంబులన్ గాల మ
ట్టని విద్యాబలమేల? విద్యయన
మౌఢ్యవ్యాఘ్రి కింపైన భో
జనమా? వెూనపు వ్రాతకోతలకు
రక్షాబంధమా? ఎందుకీ మనుజత్వంబు
నొసంగలేని చదువుల్ వైరేయపుం
మైకముల్”

మానవత్వం ఉన్న విద్య కావాలని కోరుకుంటాడు జాషువా. సమతను బోధించలేని చదువులు, పదివేల మతాలు నూరు వ్రతాలు ఎందుకని జాషువా ప్రశ్నిస్తాడు.

క్రూరులు, కుత్సితులు, అస్మదీయులు నా హక్కులు దోచుకొని నన్ను ఊరి బయటకు నెట్టినారని ఇప్పుడు నన్ను ఓదార్చు చున్నారని ఒకచోట వాపోతాడు జాషువా.

కాల్పనిక కవిత్వం లేదా భావ కవిత్వం ఒకవైపు స్త్రీ అంగాలను వర్ణిస్తూ, చలనం లేని దేవుళ్ళ పెండ్లిండ్లు జరుపుతూ ప్రతి సంవత్సరం ఆ పేరుతో దందా నడిపే విధానాన్ని ఎండగడతాడు జాషువా. కాల్పనిక కవిత్వ వాదులు దాడులు చేసినా పట్టించుకోడు జాషువా.

జాషువా కవిత్వాన్ని వ్రాయడం మొదలుపెట్టిన ఆ సమయంలో ఒకవైపు భావ కవిత్వం మరోవైపు అభ్యుదయ కవిత్వం లేదా విప్లవ కవిత్వం అలరారుచున్న ఆ సమయంలో సామాజిక మార్పు కోరుతూ తను చేసిన రచనలు ఎంతో పేరు గడించాయి.

‘‘గవ్వకు సాటి రాని పలుగాకుల
మూకలసూయ చేత
నన్నెవ్విది దూరినన్ నను వరించిన శారద
లేచిపోవునే ఇవ్వ సుధా స్థలం బొడమరే
రసలుబ్ధుల్ ఘంటమూనెదన్ రవ్వలు
రాల్చెదన్ గర గరల్
సవరించెదనాంధ్రవాణినకిన్” చెప్పడం ద్వారా తన గొప్పతనం ఏమిటో చెప్పకనే చెబుతాడు జాషువా.

సత్య హరిచంద్ర పౌరాణిక నాటకాన్ని బలిజేపల్లి లక్ష్మీకాంతం గారు రాశారు అన్న సంగతి అందరికీ విధితమే. కానీ కాటిసీను నందు జాషువా చే రచింపబడిన స్మశాన వాటిక నందలి ఆరు పద్యాలతో సత్య హరిచంద్ర పౌరాణిక నాటకానికి అత్యధిక ప్రజాదరణ వచ్చిందని చెప్పవచ్చు. అంతటి ప్రభావశీలి గుర్రం జాషువా.

తను రాసిన ఏ ఖండకావ్యమైనా సరే ఒక్కో రీతిలో సాగుతూ నవరసాలను కురిపిస్తుంది.

“కులమతాలు గీసుకున్న గీతలజొచ్చి
పంజరాన కట్టుబడను నేను
నిఖిల లోకమెట్లు నిర్ణయించిన నాకు
తరుగు లేదు విశ్వ నరుడ నేను”

అని తనకు తాను విశ్వనరుడనని చెప్పుకున్న ధీశాలి.

తను రాసిన పిరదౌసి కళాఖండంలో నుంచి

“ రాజు మరణించె నొక తార రాలిపోయె
కవియు మరణించె నొక తార గగనమెక్కె
రాజు జీవించె రాతి విగ్రహములందు
సుకవి జీవించె ప్రజల నాల్కల యందు”

సామాజిక రుగ్మతలపై అనేక సమస్యలపై, సామాజిక అలజడులపై తన కలాన్ని త్రిశూలంగా జేసి మదమెక్కిన ఏనుగును మావటి మలచిన విధంగా ఈ సమాజాన్ని మలచటానికి ప్రయత్నించిన జాషువా నిజంగా ప్రజల నాలుకల యందు ఉన్నాడు అని చెప్పడానికి ఏమాత్రం సందేహం లేదు. ఇందుకు తార్కాణం రెండు తెలుగు రాష్ట్రాలలోనే కాక తెలుగు భాషాభిమానులు ఎక్కడ ఉన్నా వాడవాడలా పల్లె పల్లెనా జాషువా జయంతి, వర్ధంతి ల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడమే.

“అస్పృశ్యుడని నిన్ను ధూర్తలోక
మెల్ల దూషించినన్ గాని
భావకవుల భ్రాంతి లోక వరుస
లందు చేర్చ కుండినగాని
చిల్లగవ్వకు సాటి రాని లోకుల్
నిన్ను పరిహసించినగాని
దళిత సామ్యవాద భావజాలము
చంక నెత్త కుండినగాని
దళిత క్రైస్తవుడాని కవి కులము
నుండి వెలివేసినన్ గాని
పురాణాలన్ని పుక్కిట బట్టావని
కులము నిన్ను దూరముంచినన్ గానీ
పంజరాన కట్టుబడని ఓ జాషువా
కవితా విశ్వమందు ధృవతారవే నీవు
బుధజనుల భూమి యందవతరించిన
శృతగిరి వాసుడా చెల్లంతు మిదిగో నీకు
నిండు జోహార్లివియే.




**ఆదూరి వెంకట రత్నం**
**కవి,గాయకులు మరియు వక్త.**
**మండల విద్యాశాఖాధికారి**
**మరియు రాష్ట్ర అధ్యక్షులు**
**ఆంధ్రప్రదేశ్ మండల**
**విద్యాశాఖాధికారుల సంఘం**


## విశ్వ కవి జాషువా

తీవ్రమైన జీవన సంఘర్షణనుండే జాషువా కవితావధూటి పుట్టింది. అందుకే.....
”నా కవితా వధూటి వదనంబు నెగాదిగా జూచి రూపురేఖా కమనీయ వైఖరులు గాంచి భళీభళీయన్నవారే మీదేకులమన్న ప్రశ్న వెలయించి చివాలున లేచి పోవుచో. బాకున గ్రుమ్మినట్లుగున్ పార్థివచంద్ర..! వచింపసిగ్గగున్”
పాపం సున్నిత మనస్కుడైన ఆ సుకవి మనసు ఎంత గాయపడినదో....?
అయినా విశ్వనరుడను నేనంటూ ఎంతో ఆత్మవిశ్వాసం ప్రకటిస్తాడు...
”కులమతాలు గీసిన గీతన జొచ్చి పంజరనాకట్టువడను నిఖిల లోకములు ఎటు నిర్ణయుంచుకున్న నాకేమి తిరుగులేదు సకలజనులకు విశ్వనరుడను నేను నాగు తిరుగులేదు”....”మత పిచ్చిగాని, వర్ణోన్నతిగాని, స్వార్థ చింతనము గానీ నా కృతులందుండదు” అని జాషువా స్పష్టపరిచారు. లిఎవరూ చూడని చీకటి కోణాలను చూడగల క్రాంతదర్శి జాషువా. వారి కవిత్వంలో జీవన సంఘర్షణలనేకం. తాత్విక దృక్పథంతో...”ఇచ్చోటనే సత్కవీంద్రుని కమ్మని కలము నిప్పులలో గటిగిపోయే” అన్న పద్యం తీవ్రమైన తాత్వికతను కలిగింపచేస్తుందిలిసంప్రదాయ పద్ధతిలో తన కవితా పాటవాన్ని తెలుగు ప్రజలకు వివిధ సాహిత్య ప్రక్రియల్లో రుచి చూపించిన ఈ కవి విశారదుడు – ఆ నాటికి ఏ తెలుగు కవి భారతీయ సాహిత్య రంగంలో సాధించలేనన్ని విశిష్ట స్థానాలను, అవార్డులను, పదవులను పొందారు. లితండ్రి వీరయ్య, తల్లి లింగమాంబల ప్రేమసాక్షిగా అంకురించిన ఈ పుష్పం చిన్ననాటి నుండే సాహితీ పరిమళాలను వెదజల్లుతూ అందరి దృష్టిని ఆకర్షించింది. విద్యాబుద్ధులలో ఎంతో నేర్పరి అయినప్పటికీ గవ్వకు సాటిరాని కొందరు కాకుల్లాగా పొడిచి అవమానించే ప్రయత్నం చేసినప్పుడు....”గవ్వకు సాటిరాని పలుగాకుల మూకల సూయచేతనన్నె విధిదూరినన్ ననువరించిన శారద లేచిపోవునే...?యివ్వసుధ్నా లింబొడమరే రసలబ్ధులు? గంటమూనిదెన్‌రవ్వలు రాల్చేదన్ గరగరల్ పచరించెద నాంధ్రవాణికిన్”అంటూ తీవ్రంగా గర్జించారు...మద్రాసులో రేడియో ప్రయోక్తగా, ఆకాశవాణిలో ప్రొడ్యూసర్‌గా అనేక ఉద్యోగాలు చేశారు. వివిధ సాహితీ ప్రక్రియల్లో అందెవేసిన చెయ్యి. కవిత్వం, నాటకాలు, కథలు లాంటి ఎన్నో సాహితీ స్వరూపాలను తనదైన శైలిలో చక్కగా స్పృశించారు. ‘గబ్బిలం’ ‘పిరదౌసి’ ‘క్రీస్తుచరిత్ర’ ప్రధానవమైన రచనలు. గబ్బిలంలో అణగారిన షెడ్యూల్డు కులాలు తమ దైనందిన జీవితంలో చవిచూస్తున్న అంటరానితనం, నిరుద్యోగం, ఆకలి, దారిద్ర్యం, దేవాలయ ప్రవేశ నిషేధం లాంటి వివక్షలను కళ్ళకు కట్టినట్లు తన భావచిత్రాలతో, విశేషణాలతో అద్భుతంగా అభివ్యక్తీకరించారు.

‘వాని ఱెక్కల కష్టంబు లేనినాడు / సస్యరము పండి పులకింప సంశయించు / వాడు చెమ్మటలోడ్చి ప్రపంచమునకు / భోజనము బెట్టు వానికి భుక్తిలేదు’ లాంటి పద్యం ఆకలి బాధ, దారిద్ర్యాన్ని వివరించగా...

“ఆలయంబున నీవు వ్రేలాడువేళ / శివుని చెవి నీకు గొంత చేరువుగ నుండు / మౌని ఖగరాజ్ఞ, పుజారి లేనివేళ / విన్నవింపుము నాదు జీవిత చరిత్ర’..... ఆలయ ప్రవేశ నిషేదాన్ని, కర్మసిద్ధాంత దుష్పరిణామాలను వివరిస్తుంది.

దేశంలోని వివిధ ప్రాంతాల చరిత్ర గొప్పదనం, వైభవాలను వివరిస్తూ గబ్బిలం కైలాసంలోని ఈశ్వరుని చెంతకు చేరుతున్నది. కవికోకిల సాహితీ సౌరభాన్ని ఆఘ్రాణించిన నాటి తెలుగు నేల ఆయనను వివిధ ప్రాంతాల్లో వివిధ రకాలుగా సన్మానించుకొన్నది. గుంటూరు పట్టణం గజారోహణంతో గండపెండేరం తొడిగింది. ప్రభుత్వం ఎంఎల్‌సి పదవిని కట్టబెట్టింది. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ఆంధ్ర విశ్వకళాపరిషత్ కళాప్రపూర్ణ బిరుదునిచ్చింది. భారత ప్రభుత్వం 1970 ల్లోనే ఆయనకు పద్మభూషణ్ అవార్డుతో ఘనంగా సత్కరించింది. ఇన్ని సత్కారాలు, ఘనసన్మానాలు పొందినా నరనరాల్లో జీర్ణించుకొన్న కులతత్వం, వర్ణ దురహంకారం ఆయనను తరచూ వెక్కిరిస్తూనే ఉండేది. సభా మర్యాదగా ఆయనను సన్మానించి సాదరంగా నమస్కరించిన వారే...నోటితో వెక్కిరించి నొసలు చిట్లించేవారు. అలా అవమానాలను ఎదుర్కొంటూనే జన్మతః వచ్చిన సాహితీ సౌరభాలను వెల్లడిస్తూ 1971బిజూలైబి24 న దివికేగారు జాషువా గారు.

**ఉష్శ్రీ తాళ్ళ**

## లక్ష్మీపురం తండాలో గడప గడపకు కార్యక్రమం



వినుకొండ సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లిగడప గడపకు మన ప్రభుత్వంలి కార్యక్రమం వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండల కేంద్రం అయిన బొల్లాపల్లి గ్రామం లోని యస్ సి కాలనీ, లక్ష్మీపురం తండా గ్రామాలల్లో నిర్వహించగా, గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జగనన్న ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ నవరత్న పథకాల ద్వారా ఒక్కొక్క కుటుంబానికి సగటున 1లక్ష రూపాయల వరకు ఆర్థిక సహాయం అందుతుందని, అందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మరియు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కి కృతజ్ఞతలు తెలిపుతూ, మళ్లీ.. మళ్లీ జగన్న నాయకత్వం లో లివినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడులి ఇక్కడ శాసనసభ్యులు గా అత్యధిక మెజార్టీతో గెలుపొంతారని ప్రజలు కార్యక్రమం ద్వారా వారి స్పందన తెలియజేశారు. ఈ సందర్భంగా వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ నవరత్న పథకాలు ప్రతి గడపకు అందుతున్నాయా, లేదా అని అలాగే గ్రామంలోని పలు సమస్యలను తెలుసుకోవటం కోసం స్వయంగా శాసనసభ్యులు వారే మండల స్థాయి అధికారుల తో కలిసి గడప గడపకు తిరిగి వారి యెక్క సమస్యలను తెలుసుకొని తక్షణ పరిష్కారం అందించే విధంగా కార్యక్రమం జరుగుతుందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, నాకు తెలియపరిస్తే తక్షణ పరిష్కారం చూపుతామని గ్రామ ప్రజలకు తెలియజేశారు.

### జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు మరియు వినుకొండ మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు



వినుకొండ సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి):గుర్రం జాషువా గారి 127 వ జయంతి సందర్భంగా ..వినుకొండ పట్టణంలో నరసరావుపేట రోడ్ లో గల జాషువా విగ్రహానికి పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు మరియు వినుకొండ మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా గుర్రం జాషువా రచనలు చేశారని,భారతదేశ కవిత్వానికి ఒక సాధికారిక స్వప్నం కలుగజేసిన మహా వ్యక్తి గుర్రం జాషువా అని తెలిపారు. సామాజిక చైతన్యమే ఇతివృత్తంగా తన రచనలను కొనసాగించారని చీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందిన గొప్ప వ్యక్తి గుర్రం జాషువా అన్నారు. కళా ప్రపూర్ణ ,కవి కోకిల ,కవిత విశారద ,నవయుగ చక్రవర్తి వంటి బిరుదులు ఆయన గొప్పతనానికి నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు,

## అభివృద్ధి పనులను వేగవంతం చేయండి



భీమవరం, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో భీమవరం నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసేదిశగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ శాఖాధికారులను శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో అయన పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ నాడు – నేడు రెండో విడత పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రైతు భరోసాకేంద్రాల భవనాలను, వైఎస్ ఆర్ హెల్త్ క్లినిక్కుల భవనాల పనులను జాప్యం చేయకుండా పూర్తిచేయాలని సూచించారు. శాఖాపరంగా జరుగుతున్న రోడ్ల నిర్మాణానాన్ని కూడా త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. చేపట్టిన పనులు నాణ్యతగా జరగాలని అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ డిఈ జి స్వామినాయుడు, జెఈ శ్రీనివాసు లు పాల్గొన్నారు.

## జిపిఐ కంపెనీ ఆధ్వర్యంలో 200 మంది ఫీల్డ్ టెక్నీషియన్స్‌కి అవగాహన సదస్సు



వినుకొండ సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ గంగినేని కళ్యాణమండపం నందు సి ఐ ఆర్ ఐ సెంట్రల్ టొబాకో రీఛార్జ్ ఇనిస్ట్యూట్ వారు మరియు జిపిఐ గ్రాండ్ ఫ్రై ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా వినుకొండ జిపిఐ కంపెనీ ఆధ్వర్యంలో 200 మంది ఫీల్డ్ టెక్నీషియన్స్ కి అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐఆర్ఐ సైంటిస్టులు డైరెక్టర్ డాక్టర్ ఈ కార్యక్రమంలో డాక్టర్ దామోదర్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ప్రభాకర్ రావు, వీరి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పొగాకు పండించే రైతులకు అధిక దిగుబడి మరియు నాణ్యత పొందడానికి రసాయనిక మందులు వాడకంపై అవగాహన కల్పించారు. అనంతరం సందర్శన అర్థం చీకటి గల పాలెం వద్ద గల పొగాకు పొలాలు పొగాకు నారుమడులు పరిశీలించి రైతులకు తగు సూచనలను అందజేశారు. కార్యక్రమానికి జిపిఐ .ప్రతినిధులు జనరల్ మేనేజర్ ఎం. ప్రభాకర్ రావు, మాట్లాడుతూ వినుకొండ బర్లి పొగాకు కు ప్రపంచంలో అంతర్జాతీయంగా ప్రాముఖ్యత కలిగి ఉందని మరియు పంట సుస్థిరంగా పదికాలాలపాటు ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. జిపిఐ. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వైఎస్. పాటిల్, మాట్లాడుతూ పురుగుమందు అవశేషాలు మరియు ఫంగస్ పదార్థాలు లేని పొగాకు రైతులు పండించేలాగా అవగాహన కల్పించాలని ఫీల్డ్ టెక్నీషియన్స్ కి తెలియజేశారు. కార్యక్రమంలో ప్రాంతీయ మేనేజర్ రమేష్ రాజు ,మరియు ఏరియా ఇన్చార్జి వీరారెడ్డి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల పంపిణీ నిరంతర ప్రక్రియ



భీమవరం, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : అర్హులకు సంక్షేమ పథకాల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, లబ్దిదారులు వలంటీర్ల ద్వారా సచివాలయాల్లో ఆన్లైన్ లో నమోదుచేసుకుంటే సరిపోతుందని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. వీరవాసరం మండలం నందమూరు గరువు గ్రామానికి చెందిన ఓదూరి వెంకటరమణకు ప్రభుత్వం ఇంటి స్థలం పట్టాను మంజూరుచేయడంతో బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ చేతులమీదుగా ఆమెకు ఇంటి పట్టా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 లక్షల మందికి పైగానే పేదలకు ఇంటి స్థలాలు మంజూరుచేసి పట్టాలను కూడా అందించారని అన్నారు. అంతే కాకుండా ఇంటి నిర్మాణానికి రూ. లక్షా 80 వేల నిధులను మంజూరుచేయడంతో పాటుగా డ్వాక్రా సంఘాల ద్వారా బ్యాంకు రుణాలను కూడా ఇంటి నిర్మాణానికి అందిస్తున్నారని అన్నారు. అర్హులై ఉంటే చాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికి వస్తాయని అన్నారు. లబ్దిదారులు త్వరగతిన ఇంటి నిర్మాణాలు చేపట్టి సొంతింటి కలను నిజం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల చలపతిరావు, ముద్రగళ్ల ఏసురాజు, రాజనాల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ ఫర్ ఆల్ కార్యక్రమం ప్రారంభించిన ఆకాష్ బైజూస్




కడప,ప్రజాపాలన ప్రతినిధి : టెస్ట్ ప్రిపరేటరీ సేవలలో అగ్రగామి సంస్థ ఆకాష్ బైజూస్ తమ ఎడ్యుకేషన్ ఫర్ ఆల్ కార్యక్రమం ద్వారా ఉచితంగా నీట్, జెఈఈ కోచింగ్ అందించేందుకు ముందుకు వచ్చింది. దీనిలో భాగంగా 9వ తరగతి నుంచి 12వ తరగతి చదువుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు, మరీముఖ్యంగా బాలికలు లబ్ధి పొందవచ్చు. ఈ విద్యార్థుల ఎంపిక కోసం ఎఎన్టీహెచ్ఈ శీర్షికన ఓ పరీక్షను నవంబర్ 5–13 తేదీలలో దేశవ్యాప్తంగా 285 కేంద్రాలలో ఆన్లైన్లో నిర్వహిచబోతుంది. ఈ పరీక్షలలో మెరుగైన ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందించనున్నారని ఆకాష్ బైజూస్ డైరెక్టర్ ఆకాష్ చౌదరి తెలిపారు.

## షుగర్ వ్యాధిగ్రస్తుల కోసం డయాబెటిక్ క్లబ్

### వాసవీ క్లబ్, వాకర్స్ అసోసియేషన్ నేతల సమక్షంలో డయాబెటిక్ క్లబ్ ఆవిష్కరణ




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : అత్యాధునిక వైద్య సేవలను ప్రజలందరికీ చేరువ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వారు మరో అద్భుత ఆవిష్కరణకు రూపకల్పన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. రమేష్ మీడియాతో మాట్లాడుతూ.. జీవన విధానంలో మార్పుల ఫలితంగా నేటి సమాజంలో అనేక మంది మధుమేహం, స్థూలకాయంతో బాధపడుతున్నారని అన్నారు. ఎంతో మందిని అనారోగ్యానికి గురిచేయడమే కాకుండా, నిశ్శబ్దంగా ప్రాణాలను హరిస్తున్న ఈ సమస్యలకు సకాలంలో చికిత్స అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. క్లబ్ సభ్యులకు ఇంటి వద్దే రక్త నమూనాల సేకరణ, మెడిసిన్ హోమ్ డెలివరీ, అత్యవసర సహాయ సేవలు అందుబాటులో ఉంటాయని డాక్టర్ రమేష్ తెలియజేశారు. డయాబెటిక్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ జి. శ్రీదేవి మాట్లాడుతూ మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధికి క్రమబద్ధమైన చికిత్స అవసరమని అన్నారు. డయాబెటిక్ క్లబ్ ఆవిష్కరణకు సహాయ సహకారాలను అందిస్తున్న వాసవీ క్లబ్, వాకర్స్ క్లబ్ ప్రతినిధులకు డాక్టర్ శ్రీదేవి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అను హాస్పిటల్ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ వి.బి. ప్రవీణ్ నాయుడు, హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్, డాక్టర్ దుగ్గిరాల పూజిత, వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సత్య కృష్ణ ప్రసాద్, వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తల్లం గంగాధరన్, వాకర్స్ ఎంజీఎఫ్ క్లబ్ ప్రెసిడెంట్ ఆర్. నళిని, బసవపున్నయ్య స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్.బి.జి.ఎం. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ మంజూరీ

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి : ప్రధానమంత్రి ఉజ్జల గ్యాస్ కనెక్షన్లు,విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలో కుసులవాడ గ్రామ పంచాయతీ లో రేగాన్ గూడెం రేగాన జట్లమ్మ కుటుంబానికి వెల్లంకి గ్రామం లో బిజేపి కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ చేతులు మీదుగా ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, మాట్లాడుతూ ఉజ్జల గ్యాస్ అన్నీ గ్రామపంచాయతీ నిరుపేదలకు, ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని ఆనందపురం మండలంలో నిరుపేద కుటుంబాలకు 600 పైగా కుటుంబాలు అప్లై చేశారని వారందరికీ ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ఇండియన్ గ్యాస్ డీలర్ ఏ.వి. సుబ్బా రాజు మాట్లాడారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ లు,ఆనందపురం,భీమిలి, పద్మనాభం మండలాల్లో నిరుపేద కుటుంబాలకు ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా మంజూరు చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా రేగాన జట్లమ్మ మాట్లాడుతూ,మా కుటుంబానికి, ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయించిన,బిజేపి నాయకులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. బిజేపి వెల్లంకి బూత్ స్థాయి నాయకులు,పి.సాయి రమేష్,గండి లక్ష్మి రావు, బోర శ్రీను,దుక్క అప్పల సూరి, రౌత్ రమణ, కొమ్ము శంకర్, బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు

## కవిత్వానికి ఒక సాధికారిక స్వప్నం గుర్రం జాషువా: మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు



వినుకొండ సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): గుర్రం జాషువా 127 వ జయంతి సందర్భంగా వినుకొండ పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో గల జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా గుర్రం జాషువా రచనలు చేశారని,కవిత్వానికి ఒక సాధికారిక స్వప్నం కలుగజేసిన మహావ్యక్తి గుర్రం జాషువా అని తెలిపారు. అటువంటి మహనీయునికి యస్ యస్ పి కాలనీలో నిర్మించనున్న "షాపింగ్ కాంప్లెక్స్" సముదాయానికి "గుఱ్ఱం జాషువా" పేరు పెట్టాలని కోరారు.

## రిలే దీక్షలకు టిఎన్ఎస్ఎఫ్ నేతల సంఘీభావం



నరసాపురం, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) :ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడంపై నిరసన వ్యక్తం చేస్తూ మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో భీమవరం పట్టణంలోని వీరమ్మచెరువు బీ.వీ.రాజు పార్క్ సెంటర్లోని స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహంవద్ద రాజ్యసభ మాజీ సభ్యురాలు, భీమవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలుపుతూ నరసాపురం నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ నేతలు బుధవారం రిలే నిరాహార దీక్షలో పాల్గొని తమ సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తాడివాడ రమేష్ బాబు, తిరుమాని హేమంత్ వర్మ, మాంద్రు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కాలిపోయిన వారికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తనయుడు బొల్లా గిరిబాబు



వినుకొండ సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం షోలాయపాలెం గ్రామం లో షార్ట్ సర్క్యూట్ వలన మెడిచర్ల శ్రీను రమణ, మెడిచర్ల కసయ్య గాలేమ్మ అనే రైతల యెక్క పూరిల్లులు పూర్తిగా కాలిపోగా, సంఘటనా స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేసిన లివినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తనయుడు బొల్లా గిరిబాబు, నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## వినుకొండ బోసు బొమ్మ వద్ద శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



వినుకొండ సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ బోసు బొమ్మ వద్ద గల శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి కళ్యాణమండపం ఆవరణలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా అమ్మవారు శ్రీ చాముండేశ్వరి దేవి అలంకారం భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం 7 గంటల నుండి 50 మంది మహిళలచే కలిసాముల ఊరేగింపు వేద పఠనం 160 మంది మహిళలచే కుంకుమార్చన ఏకాదశి రుద్రాభిషేకము అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8 గంటలకు చిన్న జీయర్ స్వామి మల్లికా ప్రసాద్ ఆధ్వర్యంలో 50 మంది చిన్నారులచే భరతనాట్య ప్రదర్శన కిక్కిరిసిన ప్రజలతో కనుల పండగగా జరిగింది. ఆలయ కమిటీ ఎం.కృష్ణాంజనేయులు పెనుగొండ రమేష్ పెండ్యాల శ్రీనివాసరావు కన్నేగండ్ల అనంత కోటేశ్వరరావు కోటా ప్రకాష్ తాత సత్యనారాయణ పోతా రామారావు గర్రె అనిల్ సన్నిధి వెంకట శ్రీనివాసరావు అప్పలరాజు తటవర్తి శ్రీనివాసరావు గజవల్లి నాగ పవన్ తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.




# సీఎం వైఎస్ జగన్ పాలనలో మహిళలకే అగ్రతాంబూలం

**చేయూత వారోత్సవాలలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు**



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి, సాధికారతకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అగ్రతాంబూలం ఇస్తున్నారని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. అజిత్ సింగ్ నగర్లోని షాదీఖానా నందు ఐదో రోజు జరిగిన వైఎస్సార్ చేయూత వారోత్సవాలలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజా రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు కళాకారులచే నిర్వహించిన నాటక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం మల్లాది విష్ణు చేతులమీదుగా లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సిడిఓ జగదీశ్వరి, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు ఉమ్మడి రమాదేవి వెంకట్రావు, కోఆప్షన్ సభ్యులు నందెపు జగదీష్, నాయకులు బెవర నారాయణ, బత్తుల దుర్గారావు, అఫ్రోజ్, పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# డిసెంబర్ 4 నుండి 9వ తేదీ వరకు శ్రీ లక్ష్మీ నారాయణ మహా క్రతువు మన్యుసూక్త హెూమం విజయవంతం చేయండి



మచిలీపట్నం టౌన్ : సెప్టెంబర్ 28 ప్రజాపాలన : కృష్ణాజిల్లా మచిలీపట్నం హిందూ కాలేజ్ గ్రౌండ్స్ లో డిసెంబర్ 4 నుండి 9వ తేదీ వరకు శ్రీ లక్ష్మీ నారాయణ మహా క్రతువు మన్యుసూక్త హెూమం నిర్వహించనున్నట్టు శ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్ కుమార రామానుజ జీయర్ స్వామి తెలిపారు. స్థానిక యతిరాజ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆహ్వాన పత్రికలను స్వామివారి పాదాల చెంతన ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల సమక్షంలో కరపత్రాలను స్వామీజీ ఆవిష్కరించారు. విశ్వశాంతి కోసం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో భక్తులంతా పాల్గొని విజయవంతం చేయాలని స్వామీజీ కోరారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు దేసు అన్నపూర్ణమ్మ, గోంట్ల శ్రీనివాసరావు గుప్తా, మోటమర్రి బాబా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో శరన్నవ రాత్రోత్సవ వేడుకలు



చీరాల, సెప్టెంబర్ 28, ప్రజాపాలన : చీరాల సంత బజారులోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో, శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. గుంటూరు మాధవరావు, గుంటూరు ప్రభాకర్ రావు తదితర శరన్నవ రాత్రోత్సవ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో, 108 కలశాలతో నగర ఊరేగింపు కనుల పండుగ జరగగా, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అభిషేకాలు గాయత్రి హెూమం ఘనంగా నిర్వహించారు. దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరుగుతున్న ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


## టెన్త్‌క్లాస్ సర్టిఫికెట్ పడిపోయినది

గుత్తుల నరేష్‌బాబు, తండ్రి : గంగామురళి అను నా టెన్త్‌క్లాస్ ఒరిజినల్ మార్క్‌లిస్ట్ మెమో బండారులంక మా ఇంటి వద్ద నుండి అమలాపురం జిరాక్స్ తీయించుకునేందుకు వెళుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కి అందజేయగలరు.

**గుత్తుల నరేష్‌బాబు**
తండ్రి : గంగామురళి
డోర్ నెం. 5/74, నారాయణరావుపేట,
బండారులంక, అమలాపురం మండలం,
సెల్ : 7483731553


# గ్రామీణ వైద్యుల గుర్తింపునకు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి... రాష్ట్ర ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్, జంగం జోషి



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్రంలో ఉన్న సుమారు 50 వేల మంది గ్రామీణ వైద్యులకు గుర్తింపును ఇచ్చే జీవో 429 ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పునరుద్ధించి మా కుటుంబాలకు ఆసరా కల్పించే గుర్తింపును ఇవ్వవలసినదిగా విజ్ఞప్తి చేస్తూ, తీర్మానము చేసి,విశాఖ జిల్లా మహాసభ లో ఆమోదించినట్లు ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపకుడు రాష్ట్ర సమాఖ్య కార్యనిర్వాహక అధ్యక్షులు జంగం జోషి అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఆనందపురం తన కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,, మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు విశాఖ రుషికండ సమీపములో ఉన్న సాయి ప్రియ రిసార్ట్స్ లో జరిగిన గ్రామీణ వైద్యుల సంఘం, ఉమ్మడి విశాఖ జిల్లా మహాసభ విజయవంతం అయినందుకు దీనికి కృషిచేసిన ఆహ్వాన, ఆహార, నిర్వహణ, క్రమశిక్షణ కమిటీలకు మరియు అనకాపల్లి అల్లూరి విశాఖ నగరం విశాఖ గ్రామీణ జిల్లాల లో గల అందరి నాయకులకు ధన్యవాదములు తెలుపుతూ తీర్మానం చేశామని మరియు రాష్ట్రంలో అనుభవ వైద్యుల సంఘాలన్నిటిని సమైక్యం చేసి గ్రామీణ వైద్యుల గుర్తింపుకు ప్రభుత్వంతో మాట్లాడే అధికారాన్ని రాష్ట్ర ఫెడరేషన్ కమిటీకి అప్పచెప్పుతూ తీర్మానం చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రాజా సిద్ధార్థ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు. జి.ఎస్. ప్రసాద్, కంబాల బాబురావు లకు మరియు కమిటీ లకు సభ విజయవంతనికి కృషిచేసిన అన్ని స్థాయిల నాయకులకు హాజరైన సభ్యులకు ధన్యవాదములు తెలుపుతూ తీర్మానించడం అయినది. ఈ సమావేశంలో గౌరవ వైద్య సలహాదారులు డాక్టర్. ఎన్. ఎల్ రావు కలం ఫౌండేషన్ చైర్మన్ మమ్ముల తిరుపతిరావు రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షులు సుగుణేశ్వరి, జిల్లా కార్యదర్శి. పి. కనకారావు కోశాధికారి పి. రామకోటేశ్వరరావు. విజయనగరం జిల్లా సలహాదారులు అల్లాడ త్రినాధరావు స్థానిక మండల అధ్యక్ష కార్యదర్శులు కడగల నారాయణరావు,పి సుధాకర్ రెడ్డి, పి. అశ్విని, రాధిక బెహరా తదితరులు పాల్గొన్నారు.

## పోషకాలున్న ఆహారాన్ని తీసుకోవాలి: ఇంచార్జ్ పీడీ శైలజ



బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి : గర్భిణీలు,బాలింతలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలున్న ఆహారాన్ని తీసుకోవాలని బాపట్ల జిల్లా ఇంచార్జ్ పీడీ శైలజ సూచించారు. జిల్లా కేంద్రంలోని బాపట్ల పట్టణంలో శీలంవారిపాలెం అంగన్వాడీ కేంద్రంలో బుధవారం అంగన్వాడీ టీచర్ నన్నిభి ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ పీడి శైలజ మాట్లాడుతూ ఐరన్ ఎక్కువగా ఉన్న రాగులు,బెల్లం,గోంగూర, వేరుశెనగ చిక్కీలు,ఎండు ఖర్జూర,అటుకులు లాంటి ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు.ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 1 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు,0-5 సంవత్సరాల పిల్లలు,ప్రతి రోజు గుడ్డు,పాలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.బిడ్డకు 6 నెలలపాటు తల్లి పాలు ఇస్తూ.7 నెల నుంచి తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారాన్ని కూడ అందించాలని తెలిపారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో వివిధ రకాల పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను గర్భిణీలకు,బాలింతలకు అందించారు.అనంతరం బాపట్ల పట్టణ సెక్టార్ 2 పరిధిలోని అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలతో సమావేశమై ప్రి స్కూల్,ఫీడింగ్,ఆర్సీహెచ్ ఐడీలు,సచివాలయాలలో ఆధార్ నమోదు ప్రక్రియ వంటి తదితర అంశాలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా ప్రతి రోజు రికార్డులు సక్రమంగా నిర్వహించాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ జయప్రద,అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగురాలికి వైద్య సేవలకు గాను రోటరీ ఆర్థిక చేయూత

**రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, 29న ఉచిత గుండె పరీక్షలు**




చీరాల, సెప్టెంబర్ 28, ప్రజాపాలన : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, రోటరీ సామాజిక భవనం నందు, డయాలసిస్ పేషెంట్, దివ్యాంగురాలైన మూకిరి మల్లేశ్వరి కి, వైద్య సహాయ నిమిత్తం రోటరీ ప్రెసిడెంట్ డా. ఐ. బాబూరావు రూ.5000/- లు ఆర్థిక సహాయం అంద చేశారు. ఈ నెల 29న ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా, క్లబ్ లో ఉదయం 9 గంటల నుండి ఉచిత గుండె పరీక్షలు(ఈసీజీ , 2డి ఎకో ) చేయబడును. పేదవారికి వారానికి సరిపడా మందులు ఉచితముగా యివ్వబడునని,ఈ సదవకాశాన్ని చీరాల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు డా.ఐ. బాబూరావు, సి.హెచ్.బాల వెంకటేశ్వరరావు, జి.వై. ప్రసాద్, పోలుదాసు రామకృష్ణ,మామిడాల శ్రీనివాసరావు, ముద్దన రఘుకూమార్,వల్లెపు శ్రీనివాసరావు,వంగర పూర్ణచంద్రరావు, డేగల తిరుపతిరావు,అమరా వీరాంజనేయులు,రోటరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జగన్ సంక్షేమపథకాలను మిగిలిన రాష్ట్రాలవారు అమలు చేయాలనుకోవడం గర్వకారణం: చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ్




చీరాల, సెప్టెంబర్ 28, ప్రజాపాలన : ప్రజా సంక్షేమవే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను, దేశంలోని మిగిలిన రాష్ట్రాల వారు కూడా అమలుచేసేందుకు ప్రయత్నించటం, మనందరికీ గర్వకారణమని చీరాలఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి అన్నారు. చీరాల మునిసిపాలిటిలోని ఎన్ ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వద్ద గల, ఓపెన్ ఎయిర్ థియేటర్ లో జరిగిన వైయస్ ఆర్ చేయూత కార్యక్రమంలో, శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి ముఖ్య అతిధిగా పాల్గొని, లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో చేయూత ను ఇవ్వటం అభినందనీయమన్నా రు. ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను,దేశంలోని మిగతా రాష్ట్రాలు కూడా,ఆదర్శంగా తీసుకోవడం గమనించాల్సిన అంశ మని పేర్కొన్నారు. తొలుత జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ జైసన్ బాబు,మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జిలు, నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ చేయూత లబ్ది దారులు పాల్గొన్నారు.

# లేళ్ళ దంపతుల సేవలు చిరస్మరణీయం

**లేళ్ళ భ్రమరాంబ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బలరామ్**



చీరాల, సెప్టెంబర్ 28, ప్రజాపాలన : డాక్టర్ లేళ్ల బాలసుబ్రమణ్యం, భ్రమరాంబ దంపతులు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయ మని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం కృష్ణమూర్తి అన్నారు. చీరాల మండలం దేవాంగపురి పంచాయతీ మాజీ సర్పంచ్, లేళ్ళ భ్రమరాంబ స్వర్గస్తురాలైనారని తెలిసి, దేవాంగపురి లోని వారి స్వగృహానికి వెళ్లి, ఎమ్మెల్యే బలరాం ఆమె పార్థివ దేహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామ్ మాట్లాడుతూ, వైద్యునిగా 1కీర్తిశేషులు డాక్టర్. లేళ్ళ బాలసుబ్రమణ్యం, సర్పంచిగా స్వర్గీయ లేళ్ళ భ్రమరాంబ, జాండ్ర పేట పరిసర ప్రాంత ప్రజ లకు అందించిన నిస్వార్థ సేవ లు, చిరస్మరణీయమన్నారు. భ్రమరాంబ పార్థివ దేహానికి నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే బలరామ్ వెంట, వైసిపి నేతలు ఆసాది అంకాళ రెడ్డి, పృధ్వి ధనంజయ,బిట్రా శ్రీను, బోయిన కేశవులు, పృధ్వి అరుణ, గవిని శ్రీనివాసరావు, బక్కా చిన్న అద్దంకి రెడ్డి, షేక్ మస్తాను, బొడ్డు సురేంద్రబాబు,గవిని నారాయణ తదితరులు ఉన్నారు.

## ఎస్.వి.సి.కేబుల్ ను ప్రారంభించిన వైసిపి ఇన్చార్జి వెంకటేష్



చీరాల, సెప్టెంబర్ 28, ప్రజాపాలన : చీరాల జె ఎస్ కాంప్లెక్స్ నందు, నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్ వి సి కేబుల్ ప్రారంబోత్సవానికి ముఖ్యఅతిధిగా వైసిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జి కరణం.వెంకటేష్ హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రారంభించారు.జంజనం కాంప్లెక్స్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన 'నేచురల్ బ్యూటీ పార్లర్"ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా కరణం వెంకటేష్ హాజరై, బ్యూటీ పార్లర్ ను ప్రారంభించారు. ఆయా ప్రాంత వైసిపి నాయకులు, కార్యకర్తలు, ముఖ్యఅతిథిగా హాజరైన వైసిపి ఇన్చార్జి వెంక టేష్ కు ఘన స్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాలలో వైస్సార్సీపీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్స్, వార్డ్ ఇంచార్జిలు, కార్యకర్తలు, ప్రజ లు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బలరామ్



వేటపాలెం, సెప్టెంబర్ 28,ప్రజాపాలన : వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయితీలోని సిలోన్ కాలనీకి చెందిన సువర్ణ కమల,కేపాల్ కాలనీకి చెందిన నూరిన గీతాంజలి, వేటపాలెం నాయినపల్లికి చెందిన గుమ్మడి జయశ్రీ అను ముగ్గురు విద్యార్థినులు, విహార యాత్ర కి వెళ్ళి దుర్మరణం చెందగా, ముగ్గురు విద్యార్థినులకు, చీరాల ఎమ్మెల్యే కరణం.బలరామ్ నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.అధికారులతో మాట్లాడి, సంఘటనకు కారణ మైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభు త్వ పరంగా సహాయం అందించేందుకు కృషిచేస్తామని, మృతుల కుటుంబసభ్యులకు, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కట్టా గంగయ్య, లేళ్ళ శ్రీధర్, మంతు,అధికారులు, స్థానిక గ్రామ పెద్దలు,నాయకు లు,ప్రజలు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన వైసిపి ఇన్చార్జి వెంకటేష్



చీరాల, సెప్టెంబర్ 28, ప్రజాపాలన : చీరాల మున్సిపల్ పరిధిలో, జరిగిన పలు శుభకార్యాలకు, ముఖ్యఅతి థిగా వైసిపి చీరాల నియోజక వర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు హాజరయ్యారు. ఆయా కార్యక్రమాలకు హాజరైన ఇన్చార్జి వెంకటేష్ కు, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.చీరాల ఎస్.జె. రంగనాయకులు బాపనమ్మ కల్యాణ మండపము నందు, జరిగిన వైసిపి యువ నేత కోడూరి ప్రసా ద్ రెడ్డి-నాగజ్యోతి దంపతుల కుమార్తెలు 'చంద్రిక-రూపా శివ దీక్షిత" నూతన వస్త్రాలంకరణ (ఓణీలు)ఫంక్షన్ కు హాజరై, వారిని ఆశీ ర్వదించారు.ఐఎంఎ.హాల్ నందు జరిగిన పొద వెంకటరావు-సుధ రాణి దంపతుల మనమరాలు 'కార్తీక" మొదటి బర్తేడే వేడుకలకు హాజరైయ్యారు. ఆయా కార్యక్రమాలలో వైస్సార్సీపీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్స్, వార్డ్ ఇంచార్జిలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మహేశ్ బాబు తల్లి ఇందిరా దేవి కన్నుమూత



టాలీవుడ్ లో మరో విషాదం చోటు చేసుకుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో ఎన్టీఆర్.. ఏఎన్నార్ తర్వాత మరెవరికీ రాని 'సూపర్ స్టార్' ఖ్యాతిని గడించిన ఘట్టమనేని క్రిష్ణ సతీమణి.. మహేశ్ బాబు అమ్మ ఇందిరా దేవి బుధవారం తెల్లవారుజామున కన్నుమూశారు. గడిచిన కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆమె హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.క్రిష్ణ.. ఇందిరాదేవిలకు ఐదుగురు సంతానం. కొడుకు రమేశ్ బాబు.. మహేశ్ బాబుతో పాటు కుమార్తెలు పద్మావతి.. మంజుల.. ప్రియదర్శినిలు ఉన్నారు. వీరిలో ప్రియదర్శిని భర్త సుధీర్ బాబు తెలుగులో హీరోగా నటిస్తున్నారు. మంజుల.. ఆమె భర్త కూడా అప్పుడప్పుడు సినిమాల్లో నటించటం తెలిసిందే.కొద్ది నెలల క్రితమే అనారోగ్యంతో ఉన్న కొడుకు రమేశ్ బాబు మరణించటం తెలిసిందే. ఆ విషాదంలో నుంచి ఇప్పటికి బయటకురాలేని వేళలో.. తాజాగా ఇందిరాదేవి మరణంతో మహేశ్ కుటుంబం తీవ్ర విషాదంతో మునిగిపోయింది. ఆమె మరణం పట్ల పలు రంగాలకు చెందిన ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

## టాలీవుడ్ లో 7 సినిమాలతో చెలరేగిపోతున్న బ్యూటీ



అందం.. అభినయం ఉంటేనే సరిపోదు. సినిమా ఇండస్ట్రీలో పేరు ప్రఖ్యాతులు రావాలన్నా.. అభిమానుల అభిమానాన్ని సొంతం చేసుకోవాలన్నా.. సుడి చాలా అవసరం. అంతేకాదు.. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవటం మరింత అవసరం. ఇలాంటివన్నీ చాలా తక్కువ మంది హీరోయిన్లకు మాత్రమే సాధ్యమవుతాయి. తన మొదటి సినిమాతోనే అందరి చూపు తన మీద పడేలా చేసుకున్నా.. కమర్షియల్ హిట్ పడని భామ శ్రీలీలా. ఈ కన్నడ కస్తూరి ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారారు.పెళ్లి సందడి మూవీతో తెలుగు ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చిన ఆమె.. అందరిని ఆకర్షించటంలో మాత్రం సక్సెస్ అయ్యిందని చెప్పాలి. తాజాగా ఆమెకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి టాలీవుడ్ లో అందరి నోట్లో నానుతోంది. టాలీవుడ్ లో మరే క్రేజీ హీరోయిన్ కు లేని రీతిలో ప్రస్తుతం శ్రీలీల చేతిలో ఏడు సినిమాలు ఉన్నట్లు చెబుతున్నారు. ఆమెను తెలుగు ఇండస్ట్రీకి పరిచయం చేసిన దర్శకేంద్రుడు రాఘవేంద్రుడి చలువతో ఆమెకు వరుస పెట్టి ఆఫర్లు వస్తున్నట్లు చెబుతున్నారు.ప్రస్తుతం రవితేజ నటించిన ధమాకా.. బాలయ్య.. మహేశ్.. శర్వానంద్.. నితిన్ సినిమాల్లోనూ ఆమె హీరోయిన్ గా నటిస్తుండటం విశేషం. అటు సీనియర్లతో పాటు ఇటు జూనియర్లు.. మరోవైపు అగ్రహీరోలతో జత కట్టిన ఈ బ్యూటీ క్రేజ్ మామూలుగా లేదంటున్నారు. ఆమె ఒప్పుకున్న ఏడు మూవీల్లో మొదట రిలీజ్ అయ్యేది రవితేజ తో నటిస్తున్న ధమాకా మూవీగా చెబుతున్నారు.

## అతనితో సినిమా చైతన్యకి కన్ఫ్యూజన్!



యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య ఏడాది ఆరంభంలో బంగార్రాజుతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. ఫాదర్ నాగార్జునతో కలిసి అందుకున్న మరో సక్సెస్ ఇది. ఆ రకంగా ఏడాదిని గ్రాండ్ గానే లాంచ్ చేసాడు. కానీ అటుపై భారీ అంచనాల మధ్య రిలీజ్అ యిన సోలో చిత్రం 'థాంక్యూ' మాత్రం వాటిని అందుకోవడంలో విఫలమైంది. విక్రమ్.కె. కుమార్ మ్యాజిక్ చైతన్య విషయంలో వర్కౌట్ కాలేదు.అటు పై బాలీవుడ్ డెబ్యూ మూవీ 'లాల్ సింగ్ చడ్డా' సైతం ఘోరమైన పరాజయాన్నే అందించింది. ఆ రకంగా హిందీలోనూ చైతన్య అంచనాలు తప్పాయి. ఈ సినిమా హిట్ అయితే బాలీవుడ్ లో కెరీర్ ని బిల్డ్ చేసుకోవాలని భావించాడు. కానీ పరాజయం అతన్ని మరోసారి వెనక్కి లాగిపెట్టింది. ఇలా ఎన్నో కారణాలు చైతన్య ని పరశురాంకి దూరం చేస్తున్నాయా? అంటే అవుననే కొత్త ప్రచారం తెరపైకి వస్తుంది.పరశురాం తో చైతన్య ఇప్పటికే సినిమా చేయాల్సి ఉంది. కానీ ఇంత వరకూ ఆ ప్రాజెక్ట్ పట్టాలెక్కలేదు. 'సర్కారు వారి పాట'కి ముందే అది ప్రారంభం కావాలి. కానీ అలా జరగలేదు. చైతన్య తమిళ దర్శకుడు వెంకట్ ప్రభను సీన్ లోకి తీసుకొచ్చి అతనితో సినిమా చేస్తున్నాడిప్పుడు. అలాగని పరశురాం ప్రాజెక్ట్ ఆగిపోయిందని కాదు. తాత్కాలికంగా అతన్ని పక్కనబెట్టినట్లు కనిపిస్తుంది.పైగా 'సర్కారు వారి పాట' ఫలితం విషయంలో మరి అంత సౌండింగ్ వినిపించలేదు. ఇవన్నీ పరశురాంని అశ్రద్ద చేసేలా చేసాయని ఇప్పటికే కథనాలు వెలువడ్డాయి. కథలో కొన్ని రకాల మార్పులు కోరడం ఆయన చేయడం..చైతన్యన సంతృప్తి చెం దకపోవడం ఇలా కొన్ని కారణాలతో ఆ ప్రాజెక్ట్ డిలే అవుతూ వస్తుంది. వీటన్నింటి నడుమ చైతన్య ఒత్తిడికి గురై కన్ ఫ్యూజన్ లోనూ పడుతున్నాడని గుస గుస వినిపిస్తుంది.ప్రాజెక్ట్ డిలే అవుతుంది తప్ప ఏదో ఒకరోజు సినిమా సెట్స్ కి వెళ్లడం మాత్రం ఖాయం గానే కనిపిస్తుందని అభిమానుతు మాత్రం ధీమాగానే ఉన్నారు. వెంకట్ ప్రభు చిత్రం తర్వాత చై మొదలు పెట్టేది పరశురాం ప్రాజెక్ట్ అని అంటున్నారు.ఇక చైతన్య కెరీర్ మొదలుపెట్టినప్పటి నుంచి అదేదో బ్యాడ్ లక్ లా ఒక హిట్టు దక్కితే ఆ వెంటనే రెండు.. మూడు పరాజయాలు పలకరించడం పరిపాటిగానే మారింది. ఆకారణంగా చైతన్య మార్కెట్ ఒక పరిమితికి మించి పెరగడం లేదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## 'ప్రభాస్ నన్ను ఎప్పుడూ దూరం పెట్టలేదు'



టాలీవుడ్ లో ప్రస్తుతం బిజీ క్యారక్టర్ ఆర్టిస్టుగా కొనసాగుతున్న వారిలో ప్రభాస్ శ్రీను ఒకరు. ఎక్కువగా కామెడీ విలన్ పాత్రల్లో తెలుగు ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నాడు. ఇండస్ట్రీలో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ కు అత్యంత సన్నిహితుల్లో ఒకరిగా శ్రీను ని పేర్కొంటుంటారనే సంగతి తెలిసిందే.సినిమాల్లోకి రాకముందు ముందు నుంచీ శ్రీను కు ప్రభాస్ తో మంచి సాన్నిహిత్యం ఉంది. ఈ నేపథ్యంలో శ్రీను కాస్త 'ప్రభాస్ శ్రీను' గా మారిపోయాడు. డార్లింగ్ ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ గా అవతరించిన తరవాత కూడా వీరి మధ్య ఫ్రెండ్ షిప్ అలానే కొనసాగుతోంది.తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీను మాట్లాడుతూ.. ప్రభాస్ గురించి పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నాడు. ప్రభాస్ తో పరిచయం దగ్గర నుంచి.. డార్లింగ్ తనను దూరం పెట్టినట్టుగా ప్రచారం జరగడం వరకూ.. అన్ని విషయాలపై మాట్లాడారు.సత్యానంద్ ఫిలిం ఇనిస్టిట్యూట్ లో యాక్టింగ్ నేర్చుకునే రోజుల నుంచి ప్రభాస్ తనకు మంచి ఫ్రెండ్ అని.. అతను ఎప్పటికైనా పెద్ద స్టార్ అవుతాడని తాను అప్పుడే అనుకున్నానని ప్రభాస్ శ్రీను చెప్పాడు.ఇప్పుడు ప్రభాస్ పాన్ ఇండియా స్టార్ అయినప్పటికీ తనతో అంతే చనువుతో ఉంటాడని నటుడు తెలిపారు. స్టార్ డమ్ ను బట్టి మారాలనే విషయం ఆయనకి తెలియదని.. అప్పుడు ఇప్పుడు అని కాదు.. ప్రభాస్ ఎప్పటికీ మారడని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రభాస్ తనను దూరం పెట్టినట్టుగా వచ్చిన వార్తలపై స్పందిస్తూ.. అందులో ఏమాత్రం వాస్తవం లేదని శ్రీను అన్నారు. డార్లింగ్ తో గొడవపడి విడిపోవాలని ఎవరూ అనుకోరని.. ఇవన్నీ పనిలేని వాళ్లు సృష్టించే ఒట్టి పుకార్లే అని స్పష్టం చేశారు.ఇక ప్రభాస్ విషయానికి వస్తే.. ప్రస్తుతం పలు పాన్ ఇండియా సినిమాల షూటింగులో బిజీగా ఉన్నాడు. ఓం రౌత్ దర్శకత్వంలో చేస్తున్న 'ఆది పురుష్' చిత్రంతో నేరుగా బాలీవుడ్ లో ఎంట్రీ ఇస్తున్నాడు. రామాయణం ఆధారంగా తెరకెక్కిన ఈ మైథలాజికల్ డ్రామాలో రాముడిగా ప్రభాస్ కనిపించనున్నారు.అక్టోబర్ 2న ఈ మూవీ ఫస్ట్ లుక్ మరియు టీజర్ ను అయోధ్యలో ఆవిష్కరించనున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న 'ఆదిపురుష్' సినిమా ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కాబోతోంది.అలానే 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్' వంటి భారీ యాక్షన్ మూవీలో ప్రభాస్ నటిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా.. వచ్చే ఏడాది సెప్టెంబర్ లో విడుదల కానుంది. దీంతో పాటుగా మారుతి డైరెక్షన్ లో డార్లింగ్ ఓ సినిమా చేస్తున్నాడు. 'మహానటి' ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'ప్రాజెక్ట్ %ఖ%' వంటి పాన్ ఇంటర్నేషనల్ సినిమాలో నటిస్తున్నారు ప్రభాస్. ఇది ఇండియాలోనే అత్యధిక బడ్జెట్ తో తెరకెక్కే సినిమా అవుతుంది. ఇదే క్రమంలో సందీప్ రెడ్డి వంగా తో 'స్పిరిట్' మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నారు.

## ఇండియాలో టాప్ రెమ్యునరేషన్ నాదే: వివి.వినాయక్



మాస్ డైరెక్టర్ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న వివి వినాయక్ సినిమాలు అంటే ఒకప్పుడు బాక్స్ ఆఫీస్ వద్ద చాలా సందడిగా కనిపించేవి. స్టార్ హీరోల ఇమేజ్ కు తగ్గట్టుగా ఆయన ఇచ్చే మాస్ ఎలివేషన్స్ మామూలుగా వర్కౌట్ కాలేదు.అప్పట్లో సుమోలతో ఒక ట్రెండ్ సెట్ చేసిన వినాయక్ హీరోల రేంజ్ ను మరో లెవెల్ కి తీసుకు వెళ్ళాడు. ముఖ్యంగా జూనియర్ ఎన్టీఆర్ తో ఆది నితిన్ తో దిల్ ఇలా వరుసగా సక్సెస్ అందుకొని మూడవ సినిమాకి బాలయ్య బాబుతో చెన్నకేశవరెడ్డి అనే సినిమా తీశాడు.కానీ ఆ సినిమా అంతగా సక్సెస్ కాలేదు. కానీ ఇటీవల మళ్ళీ విడుదల చేసినప్పటికీ భారీ స్థాయిలో రెస్పాన్స్ అందుకోవడం విశేషం. ఇక ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో వినాయక్ తనకు అప్పట్లో వచ్చిన పారితోషికం గురించి వివరణ ఇచ్చిన విధానం హాట్ టాపిక్ గా మారింది. అప్పట్లో మూడవ సినిమాతోనే సక్సెస్ అందుకున్న తర్వాత అత్యధికంగా కోటి రూపాయల రెమ్యునరేషన్ అందుకున్న తెలుగు దర్శకుడిగా క్రేజ్ అందుకున్నాడట.అంతేకాకుండా అప్పట్లో అంతకంటే ఎక్కువ స్థాయిలో తనకు టాప్ రెమ్యునరేషన్ ఇచ్చారు అని ఒక విధంగా చెప్పాలి అంటే ఇండియాలోనే ఏ దర్శకుడికి ఇవ్వనంత టాప్ రెమ్యునరేషన్ తనకు వచ్చింది అని కూడా వినాయక్ తెలిపారు. మాస్ సినిమాలకు అప్పట్లో ఉన్న హైప్ అలాంటిది అని చెప్పవచ్చు. అందుకే ఈ దర్శకుడికి ఆ స్థాయిలో ఇవ్వడానికి నిర్మాతలు సిద్ధమయ్యారు.ఠాగూర్ సినిమా తర్వాత కూడా కృష్ణ బన్నీ అదుర్స్ నాయక్ ఇలా మరికొన్ని సినిమాలతో బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్నాడు. కానీ వినాయక్ అదుర్స్ సినిమా తర్వాత మళ్లీ అలాంటి సక్సెస్ అయితే రాలేదు. అక్కినేని అఖిల్ తో చేసిన అఖిల్ సినిమా డిజాస్టర్ కావడంతో అప్పటినుంచి గుడ్ వినాయక్ బ్రాండ్ పడిపోయింది.ఇక తర్వాత మెగాస్టార్ మళ్ళీ అతని నమ్మి ఖైదీ నెంబర్ 150 చేసే అవకాశం ఇచ్చాడు. ఆ సినిమా కమర్షియల్ గా పరవాలేదు అనిపించింది కానీ ఆ తర్వాత సాయి ధరంతేజ్ తో చేసిన ఇంటిలిజెంట్ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఇక ప్రస్తుతం బెల్లంకొండ హీరోతో చత్రపతి రీమేక్ చేస్తున్నాడు. ఈ సినిమా సక్సెస్ అయితేనే వినాయక్ మళ్ళీ నిలదొక్కుకునే అవకాశం ఉంటుంది.

## పుష్ప స్టైల్.. ఆఖరికి అలాన్ వాకర్ కూడా..



స్టైలిష్ స్టార్ నుంచి ఐకాన్ స్టార్ గా అల్లు అర్జున్ ను మార్చేసిన పుష్ప సినిమా క్రియేట్ చేసిన బజ్ అంతా ఇంతా కాదు. ఈ సినిమాకు సంబంధించిన చాలా అంశాలు సోషల్ మీడియా ప్రపంచంలో ఒక సరికొత్త ట్రెండ్ సెట్ చేశాయి. దేశ విదేశాలు దాటి పుష్ప మ్యానరిజమ్స్ ఒక రేంజ్ లో వైరల్ అవుతున్నాయి. సెలబ్రిటీలు కూడా చాలావరకు తగ్గేదే లే స్టైల్ ఫాలో అవుతుండడం విశేషం. ఇక ఫాన్స్ అయితే ఏబరు పుష్ప స్టైల్ ను ఫాలో అయినా కూడా సోషల్ మీడియాలో హడావిడి కూడా చేస్తున్నారు.ఇక ప్రపంచంలో ఇటీవల కాలంలో అత్యధిక స్థాయిలో క్రేజ్ అందుకున్న ఫాడెడ్ ఫేమ్ నార్వేజియన్ %ణజీ% 'అలాన్ వాకర్' కూడా పుష్ప స్టైల్ ను ఫాలో కావడం విశేషం. రీసెంట్ గా అతను అహ్మదాబాద్ లోని ఒక ఇక మ్యూజికల్ ఈవెంట్ లో పాల్గొన్నాడు. అక్కడ అతను నిర్వాహకులతో చాలా ఫ్రెండ్లీగా కొనసాగాడు. ఇక దేశవ్యాప్తంగా వైరల్ అయినటువంటి తగ్గేదే లే డైలాగ్ స్టైల్ ను యధావిధిగా చూపించడం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.విదేశాల్లోనే చాలామంది క్రికెటర్లు అలాగే కొంతమంది సినిమా సెలబ్రిటీలు టెక్నీషియన్స్ లు ఇదివరకే పుష్ప స్టైల్ ను ఫాలో అయ్యారు. ఇక ఇప్పుడు ఆఖరికి ప్రపంచంలో ప్రస్తుతం భారీ స్థాయిలో క్రేజ్ అందుకుంటున్న అలాన్ వాకర్ కూడా అల్లు అర్జున్ స్టైల్ ను ఇమిటెడ్ చేయడం వైరల్ గా మారింది. నేటిజన్స్ ఈ వీడియోపై పాజిటివ్ గా కామెంట్ చేస్తున్నారు.ఇక పుష్ప ఫస్ట్ భారీ స్థాయిలో సక్సెస్ కావడంతో సెకండ్ పార్ట్ అంతకుమించి అనేలా తెరపైకి తీసుకురావాలి అని దర్శకుడు సుకుమార్ పక్క ప్రణాళికతో సిద్ధమవుతున్నాడు. ఫస్ట్ పార్ట్ కంటే సెకండ్ పార్ట్ లో అల్లు అర్జున్ స్టైల్ కూడా కొంతగా మారుతుందట. బాడీ లాంగ్వేజ్ లో కూడా కాస్త తేడాలు ఉంటాయని తెలుస్తోంది. ముఖ్యంగా అతని ఫేస్ లో కూడా కొన్ని మార్పులు తెస్తున్నట్లు సమాచారం. అలాగే సరికొత్త డైలాగ్స్ కూడా ఇంతకంటే హై లెవెల్ లోనే బజ్ క్రియేట్ చేయాలి అని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మరి సెకండ్ పార్ట్ ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com